
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20

పెద్దపల్లి

గురువారం ▪ 24-8-2017

మట్టి గణపతే మహాగణపతి

- 'ఖని'లో మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన
- పంపిణీ చేసిన సీపీ దుగ్గల్

- కోల్‌సిటీ టౌన్ 20



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న సీపీ

■ మెజార్టీ ప్రజలు అనుకూలం
● ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి

■ అడ్డుకోవాలని చూస్తున్నరు...
● ఎంపీ బాల్కసుమన్

■ ప్రజలు ప్రాజెక్టులు కావాలని కోరుకుంటున్నరు...
● మంథని ఎమ్మెల్యే పుట్ట మధు

■ మహారాష్ట్ర ప్రాజెక్టులతో ఎడారిలా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు
● పెద్దపల్లి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

■ 800 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి
● ఎమ్మెల్సీ భానుప్రసాదరావు

■ ఉత్తర తెలంగాణకు గుండెకాయ
● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుండా మల్లేష్



శ్రీధర్‌బాబును అరెస్ట్ చేసి తీసుకెళుతున్న పోలీసులు

కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణలో

రసాభాస..

- టీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకుల బాహాబాహి
- పోలీసుల లాఠీచార్జి, పలువురికి గాయాలు
- సభ నుంచి వాకౌట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు
- బైఠాయించిన శ్రీధర్‌బాబు, పోలీసుల అరెస్ట్
- పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా

3, 8లో



కాంగ్రెస్ నాయకుడిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

◆ ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణ ప్రభావంపై చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది. పెద్దపల్లి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం కలెక్టర్ ఎస్ ప్రభాకర్‌రెడ్డి, కేంద్ర పర్యావరణ మండలి అధికారుల బృందం ఈ అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. పోలీసులు లాఠీచార్జీ చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ సంఘటనను నిరసిస్తూ మాజీ మంత్రి డి.శ్రీధర్‌బాబు ప్రాంగణం వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,పలువురు భూ నిర్వాసితులు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ బాల్క సుమన్, పెద్దపల్లి, మంథని ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మధుకర్, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులు మాట్లాడారు.



కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, ప్రజలు



బైఠాయించిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ నాయకులు

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



● టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణారావు

- ఓదెల 6

జీలకుంటలో నష్టపోయిన పత్తిని పరిశీలిస్తోన్న టీడీపీ బృందం

పార్వతీ పుత్ర... పర్యావరణ మిత్ర...

- కాలుష్య నిరోధానికి సింగరేణి సహకారం
- విగ్రహాల తయారీ... ఉచితంగా పంపిణీ

- యైటింక్లయిన్‌కాలనీ

మధ్య పేజీల్లో



రూపుదిద్దుకున్న మట్టి వినాయక విగ్రహాలు

ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఇసుక లారీలపై

చర్యలు తీసుకుంటాం...

● సూర సైదులు, భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి, రాజన్న సిరిసిల్ల జిల్లా



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో ఓవర్‌లోడ్‌తో వెళ్లే ఇసుక లారీల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, కొదురుపాక వద్ద చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి అధికారులను నియమించామని జిల్లా భూగర్భ గనుల శాఖ జిల్లా అధికారి సూర సైదులు 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాలుగు గ్రానైట్ క్వారీలు పనిచేస్తున్నాయని, అన్‌లైన్‌లో అనుమతులు మంజూరు చేయడంతో పాటు గ్రానైట్ రవాణా కూడా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ భూముల్లో అభివృద్ధి పనుల కోసం తీస్తున్న మట్టికి కాంట్రాక్టర్ నుంచి రూ. 25 క్యూబిక్ మీటర్ చొప్పున సీనరేజ్ నిధులను వసూలు చేస్తున్నామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఇసుక క్వారీలు ఎన్ని కొనసాగుతున్నాయి ?

అధికారి: ప్రస్తుతం మానేరు వాగులో ఆరు ఇసుక క్వారీలు పనిచేస్తున్నాయి. ఇందులో చీర్లవంచ, చింతల్‌ఠాణా, కొడుముంజ, అనుపురం శాభాష్‌పల్లె, తాడూర్ ఇసుక క్వారీల నుంచి భారీ, చిన్న నీటి పారుదల శాఖలో కొనసాగే పనులతో పాటు డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఇసుకను అందిస్తున్నాం. సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలలో కొనసాగే పనులకు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఓవర్‌లోడ్ ఇసుక లారీల రవాణాపై దృష్టిసారించారా ?

అధికారి: జిల్లాలోని ఇసుక క్వారీల నుంచి ప్రభుత్వ పనులతో పాటు ప్రైవేటు పనులకు తరలిస్తున్న ఇసుక లారీలను నిత్యం తనిఖీలు చేస్తున్నాం. 9 నెలల వ్యవధిలో 450 లారీల యజమానులపై కేసులు నమోదు చేయడంతో పాటు రూ. కోటి మేర నష్టపరిహారం వసూలు చేశాం. ఇసుక క్వారీలలోనే ఓవర్‌లోడ్ ఇసుక పోయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. క్వారీల వద్ద వివిధ ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపట్టే కంపెనీలకు చెందిన సూపర్‌వైజర్లను నియమించి పరిమితికి మించిన ఇసుకను తీసుకపోకుండా చర్యలు తీసుకుంటున్నాం

ఆంధ్రజ్యోతి: జిల్లాలో మైనింగ్ చెక్‌పోస్ట్‌లు ఎన్ని ఉన్నాయి?

అధికారి: జిల్లాలో ఇసుక అక్రమ రవాణాతో పాటు ఓవర్‌లోడ్‌లను నియంత్రించేందుకు గతంలో ఉన్న చెక్‌పోస్ట్‌లను రెవెన్యూ అధికారులు, పోలీసులు తీసివేశారు. ప్రస్తుతం మైనింగ్ శాఖ నుంచే బోయిన్‌పల్లి మండలం కొదురుపాకలో చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశాం. పోలీస్ చెక్‌పోస్ట్‌లోనే మైనింగ్ సిబ్బంది ఉంటున్నారు. త్వరలోనే కంటైనర్‌నుఏర్పాటు చేసి పూర్తి స్థాయి చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో గ్రానైట్ క్వారీలు, క్రషర్‌లు ఎన్ని ఉన్నాయి ?

అధికారి: జిల్లాలో నాలుగు గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. గ్రానైట్‌ను తరలించేందుకు ఆన్‌లైన్‌లోనే అనుమతులు తీసుకుంటే వాటి ఆధారంగా మైనింగ్ శాఖ నుంచి అనుమతులను అందిస్తున్నాం. అనుమతుల్లో ఉన్న దాని ప్రకారమే గ్రానైట్‌ను తరలించాలి. జిల్లాలో తొమ్మిది క్రషర్‌లు పనిచేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్‌లు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం.



● పెంపుడు జంతువులతో ప్రబలుతున్న వ్యాధులు

● విశ్వాసానికి మారుపేరుగా నిలుస్తున్న శునకాలు

ముద్దొచ్చే జంతువులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల : మనుషులకు, జంతువులకు మధ్య విడదీయరాని బంధమే ఉంటుంది. పశువులు వ్యవసాయ రంగంలో తోడుగా నిలిస్తే, కోళ్లు, పక్షులు, కుక్కలు విశ్వాసానికి మారుపేరుగా కుటుంబంలో మనుషులుగా కలిసి పోతాయి. కోళ్లు, పక్షుల వల్ల కొన్ని వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. పెంపుడు జంతువుల వల్ల వచ్చే కొన్ని వ్యాధుల గురించి తెలుసుకుందాం.

● మైకోబ్యాక్టీరియం ఏవీఎం

మైకోబ్యాక్టీరియం ఏవీఎం అనే బ్యాక్టీరియా వల్ల పక్షి జాతుల్లో క్షయ వ్యాధి ప్రబలుతుంది. పెంపుడు జంతువుల్లో ఉండే ఏవీయన్ ట్యూబర్ క్యులోసిస్‌తో బ్యాక్టీరియాలు మనిషికి ప్రమాదభరితమైన అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంట్లో క్షయ వ్యాధిగ్రస్థులు ఉంటే కోళ్లు, పక్షులను పెంచవద్దు.

● హిస్టోప్లాస్మసిస్ వ్యాధి

హిస్టోప్లాస్మసిస్ వ్యాధి పక్షులు, కోళ్లకు చెందిన ఎరువు అధికంగా ఉండే నేలలో ఒక రకమైన ఫంగస్ ద్వారా వస్తుంది. ఈ వ్యాధి పక్షులకు సోకదు. మనుషులకు, కుక్కలు, పిల్లులు, పశువులు, గొర్రెలు, గుర్రాలకు సోకుతుంది. మనుషులలో జలుబు, జ్వరం, పొడి దగ్గు వస్తాయి.

● క్రిస్టో కోకోసిస్

కోళ్లు గబ్బిలాల రెట్ట ఉన్న ప్రదేశాల్లో పని చేసే వారు మాస్క్‌లు ధరించాలి. క్రిస్టో కోకోసిస్ అనేది కూడా కోళ్లు, పక్షుల ఎరువు అధికంగా ఉండే నేలల్లో ఫంగస్ ద్వారా పెరిగి గాలి ద్వారా మనిషి శరీరంలోకి ప్రవేశిస్తుంది. రెట్టను పావురాల గూడులను సమీపించినప్పుడు వ్యాధి మనుషులకు వచ్చే ప్రమాదం ఉంది.

● ఏవియన్ ఇన్‌ఫ్లూంజా..

ఇది వైరస్ వల్ల బర్డ్ ఫ్లూ లాగా ఉంటుంది. అడవి పక్షులు తమపేగుల్లో ఉంచుకుని సంచరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా వ్యాప్తి చేస్తాయి. ఈ వైరస్ వల్ల వాటికి ఎలాంటి హాని జరుగదు. కోళ్లు, బాతులు, టర్కీ కోళ్ల వంటి పెంపుడు పక్షులకు ఈ వైరస్ ప్రాణాంతకంగా ఉంటుంది. ఈ వ్యాధికి మనుషులు గురైతే జలుబు, జ్వరం, శ్వాసతీసుకోవడం కష్టంగా మారుతుంది. జ్వరం ఉండడంతో పాటు కండరాల నొప్పులు, తలపోటు, దగ్గు కూడా వస్తుంది.

● క్లమేడియాస్సికై

క్లమేడియాస్సికై అనేది బ్యాక్టిరియాను పోలిన ఒక సాధారణ జీవి, ఇది ప్రపంచవ్యాప్తంగా వంద పక్షి జాతుల్లో వ్యాధిని కలిగిస్తుంది. పక్షుల్లో చిలుకలు, వంగిన ముక్కు కలిగిన వాటికి వస్తాయి. స్మాలో ఎలోనెల్లోసిస్ బ్యాక్టిరియా వల్ల వచ్చే వ్యాధి. కలుషితమైన కోడి గుడ్డు, మాంసం సరిగా ఉడకకపోవడం వల్ల ఈ వ్యాధి మనుషులకు వస్తుంది. పసిపిల్లల్లో ఈ వ్యాధి తీవ్ర అస్వస్థతకు గురవుతుంది.



ముందస్తుగా టీకాలు వేయించాలి...

డాక్టర్ అంజిరెడ్డి, పశు వైద్యాధికారి



పెంపుడు జంతువులకు ముందస్తుగా టీకాలు వేయించాలి. దీంతో గాయపర్చిన ప్రమాదం సంభవించదు. పెంపుడు జంతువులను నిత్యం శుభ్రంగా ఉంచాలి. కొన్ని పెంపుడు జంతువుల వల్ల ఏర్పడిన బ్యాక్టీరియాలు మనిషిలో అనారోగ్యాన్ని కలిగిస్తాయి. ఇంట్లో క్షయ వ్యాధిగ్రస్తులు ఉంటే కోళ్లు, పక్షులను పెంచవద్దు. అస్తమా వ్యాధిగ్రస్థులు పెంపుడు జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. వాటి నుండి వెలువడే చిన్న చిన్న క్రిములు తీవ్ర అస్వస్థతకు గురి చేస్తాయి.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం

నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు



పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20
అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

చారెడు జీతం.. బారెడు పని...

మల్లారపు పురుషోత్తం, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ఉద్యోగ వాయిస్

సిరిసిల్లటౌన్: కేజీబీవీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలి. కేజీబీవీ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చారెడు జీతామిచ్చి బారెడు పని చేయించుకుంటున్నారు. పదో పీఆర్‌సీ ఆధారంగా స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది వేతనాలు పెంచాలి. విద్యాశాఖలోని మహిళ ఉపాధ్యాయులకు వర్తించే ఆకస్మిక సెలవులు 20, ప్రత్యేక ఆకస్మిక సెలవులు వర్తింప జేయాలి. వేతనంతో కూడిన ఆరు నెలల ప్రసూతి సెలవును మంజూరు చేయాలి. ఉచిత వైద్యం కోసం హెల్త్‌కార్డులు జారీ చేయాలి. వేసవి సెలవుల్లో వేతనాలను చెల్లించాలి. ఆది వారం, ఇతర సెలవు రోజుల్లో పనిచేసిన వారికి మరుసటి రోజు సెలవు ఇవ్వాలి. స్పెషల్ ఆఫీసర్లను, ఉపాధ్యాయులను, సిబ్బందిని రెగ్యూలర్ చేయాలి. రాష్ట్రంలో 6 నుంచి 10వ తరగతి వరకు కేజీబీవీను నిర్వహిస్తున్నారు. మూడు తరగతుల నిర్వాహణకు ఇచ్చే జీతాల డబ్బుతో ఐదు తరగతులు నిర్వహించి ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి తక్కువ జీతాలను చెల్లిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని కేజీబీ వీల వేతనాల కంటే మన రాష్ట్రంలోనే వేతనాలు చాలా తక్కువ ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం 9, 10 తరగతులకు నిర్వహణకు అవసరమైన డబ్బును అదనంగా కేటాయించినట్లయితే ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు మెరుగైన జీతాలు చెల్లించవచ్చు.

కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందే..

అభిప్రాయాన్ని తెలిపిన ఎంపీ, ఎమ్మెల్యేలు, పార్టీల నాయకులు

పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి రెడ్డి ఫంక్షన్ హాల్‌లో బుధవారం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణ ప్రభావంపై కలెక్టర్ ఎస్ ప్రభాకర్‌రెడ్డి, కేంద్ర పర్యావరణ మండలి అధికారుల బృందం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు, పార్టీల నాయకుల అభిప్రాయాలు వారిమాటల్లోనే...

ప్రాజెక్టులను అడ్డుకోవాలని చూస్తున్నారు...



బాల్కసుమన్-పెద్దపల్లి ఎంపీ

కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా చేపడుతున్న ప్రాజెక్టులను అడ్డుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నరు. రైతుల బాగు కోసం ఎన్ని ఆటంకాలెదురైనా కట్టి తీరుతం. కోటి ఎకరాలకు సాగునీరందించే కేసీఆర్ కల నెరవేరుతుంది. బలప్రదర్శనకు ఇది వేదిక కాదు. అలాంటి సందర్భాలు చాలా వచ్చాయి. ఇంకా వస్తాయి అప్పుడు చూసుకోవచ్చు. ప్రజాభిప్రాయ సేకరణ సమయం వృధా చేసి ప్ర జలు అస్యహించుకునేలా వ్యవహరించారు. కేసీఆర్ డౌన్‌డౌన్ అని ఎం దుకానాల్సి వచ్చింది. రైతులకు ఎకరాకు 8 వేలు ఇస్తున్నందుకా.. 24 గంటలు విధ్యుత్ సరాఫరా ఇచ్చినందుకా..మిన్ కాకతీయ ద్వారా చెరువులు నిండు కుండలా మారినందుకా..ఎరువులు, విత్తనాలు సరిపడా నిల్వ ఉంచినందుకా.. ప్రా జెక్టుల నిర్మాణం చేపట్టినందుకా.. రైతు సంక్షేమం కోసం కేసీఆర్ పాటుప డుతుంటే ఎందుకా డౌన్‌డౌన్‌లని ప్రశ్నిస్తున్నాను. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పుట్ట గతులుండవని పనికిరాని రాద్ధాంతం సృష్టిస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో తమ వంతు సలహాలు సూచనలివ్వలిసింది పోయి రాజకీయాలు చేస్తున్నరు. మహారాష్ట్రతో పాటు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రాజెక్టునిర్మాణానికి ఎందుకు ఒప్పందాలు కుదుర్చుకోలేదు. ఏడారిలా మారిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు ఆధారంగా మారింది. మోడు, బీడు వారిన భూములకు సాగు నీరందించనుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు వేగంగా పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలి.

మహారాష్ట్ర ప్రాజెక్టుతో ఎడారిలా ఎస్సారెస్పీ



దాసరి మనోహర్‌రెడ్డి-పెద్దపల్లి ఎమ్మెల్యే

మహారాష్ట్రలో పెద్దమొత్తంలో ప్రాజెక్టులు నిర్మించడంతోనే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎడారిలా మారింది. ఆయకట్టు కింది భూముల రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా ఎస్సారెస్పీకి పూర్వవైభవం రానుంది. 18లక్షల 26 వేల ఏకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరందించనుంది.13 జిల్లాల రైతులకు మేలు జరుగనుంది. ఇంత పెద్ద మొత్తంలో సాగునీరందించే ప్రాజెక్టు ఇదే. రైతు ఆనందంగా ఉంటే దేశం సమాజం బాగుపడుతుంది. జీవన విదానంలో మార్పు వస్తుంది. 150 కోలో మీటర్ల పొడవున నీరందిస్తు వస్తుంది.

ప్రాజెక్టులు కావాలని కోరుకుంటున్నారు



పుట్ట మధు-- మంథని ఎమ్మెల్యే

ప్రజలు ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలని కోరుకుంటున్నరు. 60 ఏళ్ల పాలనలో ప్రజలకు నీళ్లు తాగించని వారు ఇప్పుడు మేం ప్రాజెక్టులు కడుతుంటే అడ్డుకునే ప్రయాత్నాలు చేస్తున్నరు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణను తూర్పు, పశ్చిమ గోదావరిలను తలపించాలని ప్రాజెక్టులు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులను కడుతున్నరు. సంబండ వర్గాలు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవని నాటకాలడుతున్నరు.ప్రాజెక్టులు కడితే ఒక్క కాంత్రెంగెస్ పార్టీకి మాత్రమే నష్టం అక్కడి నిర్వాసితులెవ్వరికి నష్టం కలుగదు.

800 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి...



భానుప్రసాదరావు-ఎమ్మెల్సీ

నదులు, వాగుల నుంచి 800 టీఎంసీల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణం లేక ఈ ప్రాంతం వెనుకబడి పోయింది. తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకే సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. నాడు ప్రాజెక్టుల నిర్మాణాలకు పది, పన్నెండు సంవత్సరాలు పడితే, రెండేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు శరవేగంగా పనులు చేపడుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల 365 రోజులు సాగు నీరు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే కాలువల నిండా నీళ్లుంటాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎవరికి పర్యావరణానికి ఎలాంటి నష్టం ఉండదు.

95 శాతం మందికి అనుకూలమే..



ఈద శంకర్ రెడ్డి-ఐడీసీ చైర్మన్

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి 5 శాతం తప్ప 95 శాతం మంది అనుకూలమే. ఆ 5 శాతం మంది కాంగ్రెస్ పార్టీ నేతలే. తెలంగాణకు ఆయువుపట్టు కాళేశ్వరం ప్రాజెక్టు. దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ ప్రాజెక్టు మొదటి దశ పూర్తి కాలేదు. కేసీఆర్ ఉద్యమం చేస్తే వైఎస్ఆర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు చేపట్టారని, పదేళ్ల కాలంలో దానిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేదు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే దానిని పూర్తి చేశాం. యాసంగిలో ఒక్క తడికి ఎస్సారెస్పీ నీళ్లు ఇస్తేనే జిల్లాలో 650 కోట్ల ధాన్యం దిగుబడులు వచ్చాయన్నారు. గోదావరి, ప్రాణహిత నీళ్లు వృధాగా సముద్రంలో కలుస్తున్నా కూడా ప్రాజెక్టులు కట్టలేక పోయారన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే కాంగ్రెస్ నేతల అడ్రసులు ఉండవు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టితీరాల్సిందే.

కాళేశ్వరం ప్రాజెక్టుతో భూములు సస్యశామ్యలం



రఘువీర్‌సింగ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్

ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంది. సీఎం కేసీఆర్ అపర భగీరథుడు. అరవై ఏళ్ల పాలనలో తెలంగాణ రైతులు ఇబ్బందులుపడ్డారు. ఇప్పుడు రైతుల బాగు కోసం ప్రాజెక్టులు నిర్మిస్తుంటే కొందరు అడ్డుకుంటున్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రాజెక్టులు ఆగవు. కాళేశ్వరంతో పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. నిర్మించాల్సిందే...

మంథనిలోనే ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి..



- ఉప్పట్ల శ్రీనివాస్, భూ నిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు

మంథని ప్రాంతంలో ప్రాజెక్టు కింద ఎక్కువ భూములు పోతే ఇక్కడికి రైతులు సొంత ఖర్చులు పెట్టుకుని ఎలా వస్తారు. నిర్వాసితులున్న చోటనే ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. పత్తి, మిర్చి పంటలు పండించే వాళ్లం. నిరంతరం నీళ్లు ఉంటే తమకు నష్టం వాటిల్లుతుంది.

ఉత్తర తెలంగాణకు గుండెకాయ..



గుండా మల్లేష్-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

ప్రాణహిత చెవేళ్ళ వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు తెలంగాణకు గుండె కాయలాంటిది. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై మాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. ప్రాజెక్టు నిర్మాణం పనుల బుక్‌లెట్ అందరికి అందజేయాలి. భూమి కోల్పోయిన రైతులకు ఎకరానికి 20 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలి. ఇంటికొకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.

కాంగ్రెస్ నేతలకు గాయాలు

కరీంనగర్ ఆసుపత్రికి ఒకరి తరలింపు



గాయాలు చూపుతున్న కాంగ్రెస్ నేతలు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టు, పర్యావరణం అభిప్రాయ సేకరణ సందర్భంగా టీఆర్ఎస్, కాం గ్రెస్ కార్యకర్తల మధ్య జరిగిన తోపులాట, ఘర్షణ, పోలీసుల లాఠీ చార్జ్ చేయడంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురికి గాయాలయ్యాయి. మంథని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ తలపై దెబ్బ తగలడంతో సివిల్ ఆసుపత్రిలో చికిత్స చేయించి రెండు కుట్లు వేయించారు. శ్రీరాంభద్ర శ్రీనివాస్‌కు కూడా గాయాలు కావడంతో కరీంనగర్ అపోలో రీచ్ ఆసుపత్రికి తరలించారు. మరొకరు పోతనవేన గాంధీకి స్వల్పగాయాలయ్యాయి.

పోలీస్ స్టేషన్లలో పరస్పర ఫిర్యాదులు

ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా తలెత్తిన ఘర్షణపై టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, భూనిర్వాసితుల కమిటీ అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్, కాల్వశ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ జిన్నా రాంచంద్రారెడ్డి బసంత్ నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ ఆటంకం కలిగించారంటూ కాళేశ్వరం ప్రాజెక్టు సీఇ నల్లా వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై ఫిర్యాదు చేశారు.

ఆంధ్రజ్యోతి రామగుండం
4
గురువారం 24 ఆగస్టు 2017
రామగుండం | పాలకుర్తి | అంతర్గాం | యైటింక్లయిన్‌కాలనీ

నూతన నియామకం

కళ్యాణ్‌నగర్: తెలుగు యువత రామగుండం కార్పొరేషన్ అధ్యక్షునిగా గోదావరిఖనికి చెందిన మేకల తిరుపతియాద వ్‌ను నియమించినట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ విజ యరమణారావు తెలిపారు. తనపై నమ్మకంతో పదవికి కట్టబె ట్టినందుకు తెలుగుయువత అభివృద్ధికి, సిద్ధాంతాలకు అనుగు ణంగా పని చేస్తానని, టీడీపీకి సేవలందిస్తానని తిరుపతి చెప్పారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు విజయరమణారావు, టీడీపీ నాయకులు కోటగిరి పాపయ్య, సిరిమళ్ల జయరాములు, చిప్ప రాజేశం, చంద్రమౌళి, రవీంద ర్‌రెడ్డి, శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ



వన్‌టౌన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఏసీపీ అపూర్వరావు

కోల్‌సిటీ: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌ను బుధవారం గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు తనిఖీ చేశారు. నేరాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కార వివరాలను సీఐ గజ్జి కృష్ణను అడిగి తెలుసుకు న్నారు. సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలు, నేరాల అదుపునకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉండాలని, నేరాలు జరిగితే ఉపేక్షించేది లేదని, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి..

కోల్‌సిటీ: గణపతి నవరాత్రోత్సవాలు, నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకునేలా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్లు రామగుండం కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యా లయంలో ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై గణేష్ ఉత్సవ కమిటీ, వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సుమారు లక్ష సిరీస్ బల్బులతో నగరంలోని ప్రధా న కూడళ్ల అలంకరించాలని ఎన్‌టీపీసీ అధికారులను కోరారు. సింగరేణి ఇన్‌టేక్‌వెల్, పుష్కరఘాట్, గోదావరిఖని ప్రధాన చౌర స్తాలో ఉత్సవ వేదిక వద్ద అవసరమైన ఫ్లడ్ లైట్లను అమర్చాలని ఎన్‌టీపీసీ అధికారులను కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ జాన్‌శామ్‌సన్, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ, ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ డీ శ్రీనివాస్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ రామస్వామి, సింగరేణి సూపరింటెండెంట్ ఇంజనీర్ రాందాస్, ఎన్‌టీపీసీ అధికారి యుగంధర్‌రావు, ఎస్ఐ నాగేశ్వర్‌రావు, సింగరేణి ఆర్‌జీ-1 డీజీఎం రామకృష్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తానిపర్తి గోపాల్‌రావు, కార్పొరేటర్లు నారాయణదాసు మారుతి, అభిషేక్‌రావు, జనగామ నర్సయ్య, శారదసమ్మయ్య, పీచర శ్రీనివాస్, కొలిపాక సుజాత, గణేష్ ఉత్సవ కమిటీ నాయ కులు ఆంజనేయులు, టీఆర్ఎస్ పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన రైతులపై దాడి

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవా పూర్ గ్రామంలో బుధవారం ప్రజాభిప్రాయసేకరణకు వెళ్లిన నాయకులు, రైతులపై కాంగ్రెస్ నాయకులు అకారణంగా దాడి చేశారని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన జిన్న రాంచంద్రారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గజవెల్లి పురుషోత్తంతో పాటు మరికొంత మంది రైతులపై కాంగ్రెస్ నాయకులు కుర్చీల తో దాడి చేసి గాయపరిచారని జిన్న రాంచంద్రారెడ్డి ఫిర్యాదు చే శారు. కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచె, రాంబల్ల శ్రీను, మహంకాళి స్వామి, చొప్పరి సదానందం, మరికొంత మంది ప్రజాభిప్రాయ సేకరణకు ఎందుకు వచ్చారని, సమావేశం ఎందుకయ్యారని దూషిస్తూ ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

కళాశాలలో ఘర్షణ

కోల్‌సిటీ: గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఒక కళాశా లలో డబ్బుల విషయంలో బుధవారం ఘర్షణ జరిగింది. ఎస్ఆర్‌కే కళాశాల పూర్వపు యాజమాన్యంకు డబ్బులు ఇచ్చానని, తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలంటూ గుడాల రమే ష్ అనే వ్యక్తి కళాశాలకు వెళ్లి అడుగగా దాసరి చంద్రశేఖర్‌కు రమేష్‌కు మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు వన్‌టౌన్ పోలీసులు పేర్కొన్నారు. ఈ విషయంలో పరస్పరం దాడులకు పాల్పడినట్లు తెలుస్తున్నది. ఈ ఘర్షణలో చంద్రశేఖర్, రమేష్‌పై కేసు న మోదు చేసినట్లు ఎస్ఐ దేవయ్య తెలిపారు.

కేశోరాంలో ఇద్దరూ ఇద్దరే...

- కార్మికులను ఆకర్షించే హామీలు
- ఎన్నికల్లో వ్యూహాత్మకంగా అభ్యర్థుల పోటీ


బయ్యపు మనోహర్‌రెడ్డి, ముల్కల్ల కొమురయ్య, అభ్యర్థి కౌశిక హరి, తోడేటి రవికుమార్

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కంపెనీ పర్మినెంట్ కార్మిక సంఘం గుర్తింపు సంఘం ఎన్నికల్లో బరిలో నిలిచిన అభ్యర్థులు వ్యూహాత్మకంగా పోటీ చేస్తున్నారు. గురువారం జరిగే పోలింగ్‌లో గెలిచేందుకు కార్మికులను ఆకర్షించే హామీలు ఇస్తున్నా రు. ఎన్నికల్లో గెలిచేందుకు ఇప్పటికే వారం రోజులుగా తీవ్రస్థాయిలో ఇరువర్గాల అభ్యర్థులు ప్రచారం నిర్వ హించారు. సోమ, మంగళవారాల్లో ఇరువర్గాల అభ్యర్థులు గేట్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి గతంలో చేసిన పనులతో పాటు ఇప్పుడు ఎన్నికల్లో గెలిపిస్తే చేసే పనులపై హామీలు ఇచ్చారు. కంపెనీలో కార్మికు ల కష్టాలు తాను తీరుస్తానంటూ ఒకరికొకరు పోటీప డి హామీలు ఇచ్చారు.

బయ్యపు మనోహర్‌రెడ్డి, అధ్యక్ష పదవి అభ్యర్థి

ముల్కల్ల కొమురయ్య, ప్రధానకార్యదర్శి అభ్యర్థి

రెండేళ్ల పదవీకాలంలో చేసిన పనులు

కంపెనీలో పర్మినెంట్ కార్మికులు 216మంది ఉంటే 144మందికి గ్రేడ్‌లు, ఇంక్రిమెంట్లు ఇప్పించాం. అలాగే ఐదుగురు కార్మికులకు స్టాఫ్ హోదా(5వ గ్రేడ్) క ల్పించాం. రిలయన్స్ కంపెనీ ద్వారా ప్రతి కార్మికునికి రూ.20లక్షల ఇన్సూరెన్స్ కల్పించాం. కంపెనీలో ప్రస్తు తం కార్మిక కుటుంబానికి 100యూనిట్లు ఇస్తుంటే మరో 10యూనిట్లు అదనంగా విద్యుత్ ఇప్పించాం. ప్రతి కార్మికుని కుటుంబానికి హెల్త్ కార్డు ఇప్పించాం. అంతేకాకుండా పదవీవిరమణ పొందిన ప్రతి కార్మికు నికి యాజమాన్యంచే సన్మానంతో పాటు గిఫ్ట్‌ను అంది స్తున్నాం. కార్మిక కుటుంబంలో వివాహానికి మ్యారేజ్ గిఫ్ట్, ముఖ్యంగా కార్మికుల కుటుంబాలను పీడిస్తున్న కెమికల్ వాడకాన్ని కేశోరాంలో రద్దు చేయించాం. కార్మికుల పిల్లలందరికి కంపెనీలో అప్రెంటిస్‌షిప్ ఇప్పించేందుకు అగ్రిమెంట్ చేయించాం. కార్మికుల ఇళ్ల చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు అంగీకారం చేసు కున్నాం. ఇప్పుడు ఎన్నికల్లో గెలిపిస్తే ఇప్పుడిచ్చే 2210 బోనస్‌కు మరో రూ.10వేలు బోనస్ అదనంగా ఇప్పిస్తాం. కంపెనీలో మరో 20మందికి స్టాఫ్ హోదా(5వ గ్రేడ్)ను కల్పిస్తాం.

కౌశిక హరి, అధ్యక్ష పదవి అభ్యర్థి

తోడేటి రవికుమార్, ప్రధానకార్యదర్శి అభ్యర్థి

గెలిపిస్తే వచ్చే రెండేళ్ల పదవీకాలంలో చేస్తామన్న పనులు

తాము గతంలో గుర్తింపు సంఘానికి నాయకత్వం వహించి అనేక సమస్యలు పరిష్కరించామని, ఇ ప్పుడు ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతి కార్మికుడి పదవీవిర మణ వయోపరిమితిని 58ఏళ్ల నుంచి 60ఏళ్లకు పెంచుతామన్నారు. సీనియార్టీ ప్రకారం ప్రతి కార్మికు డికి డబుల్ గ్రేడ్ ఇంక్రిమెంట్ ఇప్పిస్తాం. ముఖ్యంగా టెక్నీషియన్ కార్మికులందరికి గ్రేడ్-సీ అలవెన్సులు ఇప్పిస్తాం. ప్రతి కార్మిక కుటుంబంలో వారి తల్లిదం డ్రులకు కూడా రూ.10లక్షలతో కూడిన హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తాం. కంపెనీలో కార్మికులకు వేధింపులు, సస్పెండ్‌లు ఉండవన్నారు. ప్రతి కార్మికుని ఇంటికి ఉచితంగా విద్యుత్ ఇప్పిస్తాం. కార్మికులు ఆర్థికంగా లాభం పొందే విధంగా యాజమాన్యంచే ఇంక్రిమెం ట్లు, గ్రేడ్‌లు, అలవెన్సులు ఇప్పిస్తాం. 72మంది ట్రైనిం గ్ కార్మికులను రెగ్యులరైజ్ చేసేందుకు పరిష్కారం చూపుతాం. పర్మినెంట్ కార్మికులు 216 నుంచి 500మందికి చేరే విధంగా చర్యలు తీసుకుంటాం. ఐదేళ్ల సర్వీసు లోపు ఉన్న ప్రతి కార్మికుడికి గ్రాట్యూటీ ఇప్పిస్తాం. మెరుగైన బోనస్‌తో పాటు గతంలో నష్టపో యిన బోనస్‌ను అందిస్తాం.

కేశోరాం గుర్తింపు సంఘం ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- నేడే పోలింగ్, సాయంత్రం ఫలితాల వెల్లడి

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కంపెనీ పర్మనెంట్ కార్మిక సంఘం గుర్తింపు సంఘం ఎన్నికలు గురువారం జరుగనున్నాయి. 216మంది కార్మికులు ఉన్న గుర్తింపు సంఘానికి రెండు ప్యానెళ్ల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. బీజేపీ నాయకుడు కౌశికహరి అధ్యక్ష పదవికి, స్థానిక నాయకుడు తోడేటి రవికుమార్ ప్రధాన కార్యదర్శి పదవికి బరిలో ఉండగా, శాప్ మాజీ చైర్మన్ రాజేందర్ మక్కాన్‌సింగ్ బలపర్చిన ప్యానల్‌లో కార్మిక నాయకుడు బయ్యపు మనోహర్‌రెడ్డి అధ్యక్ష పదవికి పోటీ చేస్తుండగా ముల్కల్ల కొమురయ్య ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్నాడు. కంపెనీ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో గురువారం ఉదయం 5.30గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 3.30గంటలకు ముగుస్తుంది. అనంతరం ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు వెల్లడించనున్న ట్లు ఎన్నికల అధికారి అంబాల పూర్ణ చందర్ తెలిపారు. రెండుప్యానెళ్ల అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం ని ర్వహించారు. కార్మికులను ఆకట్టుకునే విధంగా హామీలు ఇచ్చి, ప్రచారం చేసి గెలుపు ధీమాలో ఉన్నారు.

రెండు ప్యానెళ్ల అభ్యర్థులు గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచేందుకు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిత్యం కార్మికు లను కలుస్తున్నారు. మంగళవారం సాయంత్రానికే ప్రచారం ముగిసిన తరువాత కంపెనీ వర్కర్స్ కాలనీలో ఇంటింటికి వెళ్లి అభ్యర్థులు తమను గెలిపించాలని కార్మికు లను వేడుకుంటున్నారు. అలాగే కార్మికులు నివాసముం టున్న గ్రామాలు పాలకుర్తి, కొత్తపల్లి, రామారావుపల్లి, ఈసాలతక్కళ్లపల్లి, జయ్యారం, పుట్నూర్, కన్నాల రాణాపూర్ గ్రామాల్లో కూడా అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు.

అవగాహనా సదస్సు

కోల్‌సిటీటౌన్: పిల్లల అభివృద్ధిపై రామ గుండం కార్పొరేషన్‌లోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం అవగాహన సదస్సు లు నిర్వహించారు. స్థానిక 45వ డివిజన్ చంద్రబాబుకాలనీలోని అంగన్‌వాడీ కేం ద్రంలో అంగన్‌వాడీ టీచర్ బూరుగు భాగ్య లక్ష్మి పిల్లల తల్లిదండ్రులకు పిల్లల అభివృ ద్ధికి సంబంధించిన వివరాలను తెలియజేసే ప్రోగ్రెస్ కార్డులను పంపిణీ చేశారు. ప్రతి మూడు నెలలకోసారి అంగన్‌వాడీల్లో బరువు, ఎత్తు చూపించుకోవాలని, ఎలాంటి పోషకాహారం ఇవ్వాలో తదితర వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఆయాలు పాల్గొన్నారు. అలాగే చైతన్యపురి కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి చైతన్యపురి కాలనీ ప్రాథమిక పాఠశాల ప్ర ధానోపాధ్యాయుడు శ్రీనివాస్ హాజర య్యారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీ చర్ శైలజ, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

లక్ష్మీనగర్: ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా మాజీ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జరిగిన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకర ణకు వెళ్లిన పార్టీ కార్యకర్తలతో పాటు రైతులపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడికి పాల్పడడం సిగ్గు చేటని మండిపడ్డారు. మాజీ మంత్రితో పాటు అక్రమంగా అరెస్టు చేసిన కార్యక ర్తలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ అధ్యక్షుడు కాల్వ లింగస్వామి ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఎం రవి కుమార్, నాయిని ఓదెలు, గడ్డం శేఖర్, సింహాచలం, యుగంధర్, గడ్డం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం నిర్వహించిన ప్రజాభి ప్రాయ సేకరణకు వచ్చిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ నాయకులు హర్కార వేణుగోపాల్‌రావులను అరెస్టు చేయడం, పార్టీ కార్యకర్తలు, రైతులపై టీఆర్ఎస్ కార్యకర్తలు దాడికి పాల్పడడం హేయమైన చర్య అని ఐఎ న్‌టీయూసీ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ రాజలింగం,పేర్కొన్నారు.

29, 30తేదీల్లో టోకెన్ సమ్మె

కోల్‌సిటీ: మున్సిపల్ కార్మికులకు జీహెచ్ఎంసీ కార్మికు ల వలే జీతాలు చెల్లించాలంటూ ఈ నెల 29, 30తేదీల్లో రెండు రోజులు టోకెన్ సమ్మె నిర్వహించనున్నట్లు సీఐటీ యూ, ఏఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ నా యకులు బుధవారం రామగుండం కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లకు సమ్మె నోటీసు ఇచ్చారు. సీఐటీ యూ నాయకుడు యాకయ్య మాట్లాడుతూ రెండు సంవ త్సరాలుగా వేతనాలు పెంచకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, జీహెచ్ఎంసీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, మున్సిపల్ కార్పొరేషన్, నగర పంచాయతీ కార్మికులకు అమలు చేయాలని, అక్కడ రెండు దఫాలుగా పెరిగాయని, కానీ ఆ వేతనాలు ఇక్కడ అమలు చేయకుండా ప్రభుత్వం మొండిగా వ్యవ హరిస్తుందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఖాతాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కమిషనర్‌కు వినతి పత్రం ఇచ్చిన వారిలో కృష్ణ, లలిత, రమణ, నాగ మణి, రవీందర్, దస్తగిరి, శ్రీనివాస్, రాము, స్వరూప, స త్యవతి, స్వరూప, శ్రీనివాస్, రాజన్న ఉన్నారు.

ప్రణాళిక ప్రకారమే ప్రజాభిప్రాయ సేకరణలో గొడవ

కళ్యాణ్‌నగర్: పెద్దపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజాభిప్రాయ సేకరణలో మాజీ మంత్రి శ్రీధర్‌బాబు ముందుగా అనుకున్న ప్రణాళిక ప్రకారమే సభను నడవివ్వకుండా గొడవ చేశారని తెలంగాణ వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లవజుల విజయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. సభ సజావుగా సాగుతున్న సమయంలో మాజీ మంత్రి శ్రీధర్‌బాబు 300మంది కాంగ్రెస్ కార్యకర్త లతో సభా ప్రాంగణానికి వచ్చి సభను భంగ పరిచాడని, రావడంతోనే సీఎం డౌన్ డౌన్, కేసీఆర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రాజకీయ చేయడానికి ప్రయత్నించా రని ఆరోపించారు. ఇదంగా కాళేశ్వరం ప్రా జెక్టును అడ్డుకునేందుకేనని ఆరోపించారు.

ఆంధ్రజ్యోతి
4★
మంథని
గురువారం 24 ఆగస్టు 2017
మంథని । ముత్తారం । కమాన్‌పూర్ । రామగిరి

మండల సమావేశం వాయిదా

కమాన్‌పూర్ : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కోరం సరిపోవడంతో వాయుదా వేసినట్లు ఎంపీపీ ఇనగంటి ప్రేమలత తెలిపారు. ఉదయం 11గంటలకు జరగాల్సిన సమావేశానికి నలుగురు ఎంపీటీసీలు మాత్రమే హాజరుకావడంతో పాటు నియోజకవర్గం స్థాయి అధికారులు కూడా హాజరుకాక సమావేశ మందిరం ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది. ఆరుగురు ఎంపీటీసీలు ఉన్న కొన సాగించాల్సి ఉండగా మధ్యాహ్నం 12.30గంటలకు వరకు ఎంపీటీసీల కోరం సరిపోక పోవడంతో వాయిదావేశారు.

విద్యార్థులకు అందని కంప్యూటర్ విద్య



కేశనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు

● పాఠశాలల్లో నిరుపయోగంగా కంప్యూటర్లు
● నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

ముత్తారం : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందాలనే ఉద్దేశ్యంతో గత ప్రభుత్వాలు సక్సెస్ స్కూల్ కార్యక్రమంలో బాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్లు కోనుగోలు చేసి అందజేసింది. 2006లో జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్య ప్రారంబించారు. అయితే వీటి నిర్వహణ బాధ్యత ప్రైవేటీకరణ చేసి కొన్ని రోజులు ప్రతి పాఠశాలకు ఇద్దరు కంప్యూటర్ బోధకులను నియమించారు. అయితే 2011లో ఇద్దరికి గాను కేవలం ఒక్కరిని తీసివేసింది. 2013లో ఇద్దరిని తీసివేసింది. దీంతో కంప్యూటర్ బోధన విద్యార్థులకు దురం అవుతు వచ్చింది. మండలంలోని మొత్తం 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉండగా, ప్రతి పాఠశాలకు 10-12 కంప్యూటర్లు అందజేశారు. దీంతో కంప్యూటర్ విద్య కోసం ప్రత్యేకంగా పాఠశా లలో గదిని ఏర్పాటు చేసి కంప్యూటర్లను భద్రపరిచారు. కంప్యూటర్ విద్య కొన్ని రోజులు సాగిన రానురాను విద్య దూరమై కంప్యూటర్లు అటకెక్కాయి. కొన్ని పాఠశాలల్లో కంప్యూటర్లు పాడైపోతే, వాటికి సంబంధించిన రిపేరు చేయించడానికి ఉపాధ్యాయలు ఏజెన్సీ చుట్టూ తిరిగినా బాగా చేయించలేక పోయారు. కేవలం ఒక్క సీపీయూతో నాల్గు నుంచి ఐదు కంప్యూటర్‌లు నడిపించడంతో విద్యార్థులకు విద్యా సరిగ్గ అందడం లేదని విద్యార్థులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. పేరుకే పాఠశాలలో కంప్యూటర్ విద్య అని చెప్పుకోవడం తప్ప పిల్లలకు కంప్యూటర్లు కూడా చూపెట్టడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంప్యూటర్ విద్య బోధించాలని ఆయా పాఠశాలల్లోని విద్యార్థులు కోరుతున్నారు.

కంప్యూటర్ నేర్చుకోవాలని ఉంది
- ప్రేమ్‌కుమార్, విద్యార్థి, కేశనపల్లి జడ్పీహెచ్ఎస్



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతో పాటు కంప్యూటర్ విద్య కూడా నేర్చు కోవాలని సంకల్పించిన ప్రభుత్వం మా కోసం కంప్యూటర్‌లను అందించింది. అయితే కేవలం అవి తుప్పు పట్టి పాడయిపోతున్నాయి. కాని మా చదువుకు ఎలాంటి ఉపయోగం లేదు. నాకు కంప్యూటర్ నేర్చుకోవాలని అశాగా ఉంది. కాని మా స్కూల్‌కు కేవలం ఐదు కంప్యూటర్‌లను మాత్రమే అందజేస్తే నాలుగు కంప్యూటర్‌లు పాడైపోయాయి.

పుస్తకాలకే పరిమితం అవుతున్నాం
- రోషిణి, విద్యార్థి, కేశనపల్లి జడ్పీహెచ్ఎస్



ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం పుస్తకాలకే పరిమితం అయ్యే పరిస్థితి ఎదువుతుంది. ప్రభుత్వం కంప్యూ టర్‌ను అందించి వాటి పరిరక్షణ మరిచిపోయింది. స్థానిక ఏజెన్సీలు వాటి బాధ్యతలు మరిచిపోయారు. పాడైపోతే వాటిని పక్కనపెట్టడం తప్ప మారోపరిస్థితి లేదు. కనీసం వారంలో ఒక్క రోజైన కంప్యూటర్‌పై అవగహణ నేర్చుకోవడానికి ప్రభుత్వ పాఠశాలల్లో అవకాశం లేకుండా పోతుంది.

నేడు ప్రజా చైతన్య ర్యాలీ

మంథని రూరల్: మట్టి వినాయకులను పూజించి పర్యావరనాన్ని కాపాడుదామంటు ప్రజలకు అవగాహన కల్పించడానికి గురువారం లయన్స్ క్లబ్ మంథని మిత్ర ఆధ్వర్యంలో ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు మేడగోని వెంకటేశ్ బుధవారం తెలిపారు. పట్టణంలోని విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి మట్టి వినాయకులతో ప్రచారం నిర్వహిస్తామన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో శ్రీపాద ట్రస్టు ద్వారా గాంధీ చౌక్‌లో మట్టి వినాయక విగ్రహాలను అందజేస్తామని యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, నాగరాజు, కిశోర్ రెడ్డి, శేఖర్, బయ్య శ్రీకాంత్ తెలిపారు.

ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి

మంథని రూరల్: ప్రాజెక్టుల నిర్మాణంలో భూమిని కొల్పోతున్న ఎస్సీ, ఎస్టీ రైతులకు భూమికి బదులు, భూమిని ఇవ్వడంతో పాటు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ బుధవారం డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించిన తరువాతే భూసేకరణ చేయాలన్నారు. 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలన్నారు.

28 నుంచి మండల స్థాయి క్రీడోత్సవాలు

మంథని: ఈనెల 28, 29 తేదీల్లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) అండర్-14, 17 విభాగాల్లో క్రీడోత్సవాలను నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎస్ మండల కమిటీ అధ్యక్షరాలు, ఎంఈవో లక్ష్మీ, కార్యదర్శి దొమ్మటి రవి బుధవారం తెలిపారు. ఈనెల 28న బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీవాల్, అథ్లెటిక్స్, 29న బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీవాల్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిభ కనర్చిన క్రీడాకారులను జోన్ స్థాయి పోటీలకు పంపుతామన్నారు.

భట్టుపల్లి వద్ద ట్రాఫిక్ జామ్

మంథని రూరల్: మండలంలోని భట్టుపల్లి మర్రివాగు వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద బుధవారం రెండు గంటల పాటు ట్రాఫిక్ జామ్ అయింది. బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా పక్క నుంచి ఏర్పాటు చేసిన రహదారి పక్కన గత ఐదు రోజుల క్రితం ఏపీ29 యూ 1615 నెంబర్ గల ట్యాంకర్ అదుపు తప్పి పక్కకు బోల్తా పడింది. దాన్ని తొలగించే ప్రయత్నంలో పెద్ద క్రేయిన్ సహాయంతో పనులు మొదలు పెట్టగా ట్యాంకర్ రోడ్డు పైకి రావడంతో మంథని-కాటారం-భూపాలపల్లి-కాళేశ్వరం ప్రధాన రహదారిపై దాదాపు నాలుగు కిలో మీటర్ల మేర రెండు వైపులా వాహనాలు రోడ్డు పై నిల్చి పోయాయి. తర్వాత క్రేయిన్ సహాయంతో ట్యాంకర్‌ను పక్కకు తొలగించడంతో వాహనాలు యధావిధిగా నడిచాయి.

ఎస్సీ కుటుంబాల కరెంట్ మీటర్ల కోసం విరాళం



ట్రాన్స్‌కో ఏడీఏకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

మంథని: నియోజకవర్గంలోని మహాముత్తారం మండలంలోని 800 ఎస్సీ కుటుంబాలకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ. లక్ష ను విరాళంగా ప్రకటించారు. ఈమేరకు ఎమ్మెల్యే పుట్ట మధు తన నివాసంలో లక్ష చెక్కును కాటారం ట్రాన్స్‌కో ఏడీ సంపత్‌రావుకు అందజేశారు. 800 ఎస్సీ కుటుంబాలకు కరెంట్ మీటర్ కనెక్షన్ కోసం తమ ట్రస్టు ద్వారా రూ. లక్ష విరాళంగా అందజేసినట్లు ఎమ్మెల్యే పుట్ట మధు తెలిపారు. కార్యక్రమంలో పుట్ట లింగమ్మ ట్రస్టు చైర్మన్ బిట్టు శ్రీను, మహాముత్తారం జెడ్పీటీసీ మండల రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే..

టీఆర్ఎస్ మంథని మండల అధ్యక్షుడు కొండ శంకర్ 50వ జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పుట్ట మధు పాల్గొన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో మధు, టీఆర్ఎస్ నేతల మధ్య కొండ శంకర్ పుట్టిన రోజు,ను జరుపుకున్నారు. మధు, శంకర్‌లు కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ శ్రేణుందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ నేతలు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యతగా గుర్తించాలి



స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్జీ-3, అధికారులు

మంథని(రామగిరి) : పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యతగా గుర్తించాలని ఆర్జీ-3 జీఎం రాజేందర్‌రెడ్డి అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ లో భాగంగా బుధవారం సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపిఏలో సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ పక్వాడ్ కార్యక్రమాన్ని ప్రారంబించారు.పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ క్రమంలో డిస్పెన్సరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఏపిఏ జీఎం వీరారెడ్డి, ఎస్‌వోటూ జీఎం పి. శ్రీనివాస్, ఏసీఎమ్‌వో శ్రీనివాస్, డాక్టర్ విజయ్‌రాజ్, పర్సనల్ మేనేజర్ శ్రీనివాస్, డీజీఎంలు నాగేశ్వర్‌రావు, శ్రీధర్, వెంకటరావు, ఏజీఎం టీవిరావు, ఏరియా సేఫ్టీ అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల అరెస్టులను నిరసిస్తూ ఆందోళన

మంథని(రామగిరి): కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్వాసితుల ప్రజాభిప్రాయ సేకరణను జిల్లా కేంద్రంలో నిర్వహించడాన్ని వ్యతిరేకించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ శ్రేణులపై టీఆర్ఎస్ శ్రేణుల దాడులను నిరసిస్తూ బుధవారం మండలంలోని లద్నాపూర్ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, ఎంపీ బాల్క సుమాన్ దిష్టిబొమ్మలను లద్నాపూర్‌లో దహనం చేశారు. కాళేశ్వరం ప్రాంతానికి చెందిన భూనిర్వాసిత గ్రామాల ప్రజల వద్ద నిర్వహించాల్సిన అభిప్రాయా సేకరణను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు అరగొండ సంతోష్, అడ్డురి ప్రవీణ్, తొట్ల ప్రసాద్, ఇజ్జగిరి సంతోష్, వేగోలపు సంతోష్, ఉడుత శంకర్, గండి ప్రశాంత్, కలవేని శ్రీకాంత్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్తారంలో..

ముత్తారం: మండల కేంద్రంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ధర్నా నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ప్రజా అభిప్రాయ సేకరణ అని పిలిచి మాజి మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు సూమారు 200మంది రైతులను అరెస్టు చేసినందుకు నిరసరణగా దిష్టిబొమ్మ దహణం చేసినట్లు తెలిపారు. తాటిపాముల శంకర్, బుచ్చంరావు, ఎడవేన సంపత్, గోవిందుల అనంద్, శ్రీనివాస్, చొప్పరి సది, రాకేష్, అలగం సంపత్, రామంచ మహేందర్ పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వినతి

కమాన్‌పూర్ : గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించి తమ న్యాయమైన డిమాండ్లను అమలుచేసే విదంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ మంథనిలో ఎమ్మెల్యే పుట్ట మధుకు బుధవారం తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్లు, బిల్‌కలెక్టర్ల ఉద్యోగ సంఘం ఆద్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. వీరు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కారోబర్లు, బిల్‌కలెక్టర్లు, సిబ్బంది చాలీచాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కారోబర్లు, బిల్‌కలెక్టర్లకు రూ.15500. సిబ్బందికి రూ10500ల జీతాలు పెంచడంతో పాటు అర్హులైన వారికి రెగ్యూలైజ్ చేయాలని కోరారు.. సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నకోటి వెంకటేశ్, ప్రదాన కార్యదర్శి అశోక్, నాయకులు బోగె తిరుపతి, నంది శ్రీనివాస్, కనకయ్య, భీంరాజ్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత అధికారులదే

ముత్తారం: మూడో విడుత హారితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ సైతం అధికారులదే పూర్తి భాధ్యత అని జిల్లా వ్యవసాయ అధికారి, హరితహారం మండల ప్రత్యేక అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల స్థాయి అధికారులతో విసృత సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మండలంలోని లక్కారం, ముత్తారం గ్రామాల్లోని రైతులకు టేకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్తె చంద్రమౌళి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడివో విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టేకు కాండాల పంపిణీ

కమాన్‌పూర్ :వ్యవశాయ శాఖ, ఐకేపీ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా బుధవారం రైతులకు టేకు కాండాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి ప్రమోద్ కుమార్ తెలిపారు. టేకుకాండాలను నాటే విధానంపై ఐకేపీ సభ్యులకు ఏవో అవగాహన కలిపించారు. ఎంపీడీవో రాజు, ఏపీవో రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కువర్, రైతులు ఉన్నారు.

విద్యార్థికి అభినందన

మంథని రూరల్: న్యూఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా ఇండిపెండెన్స్ కప్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి నాగెల్లి రాకేష్‌ను బుధవారం ప్రిన్సిపాల్ ఎస్. రమేష్, లెక్చరర్లు అబినందించారు. సీనియర్ విభాగంలో రాకేష్ రజిత పథకం సాధించడం సంతోషకరమన్నారు. మాస్టర్ సమ్మయ్య, లెక్చరర్లు వెంకటేశ్, సురేష్, కృష్ణ ప్రసాద్, లక్ష్మణ్ కుమార్, మాలతి పాల్గొన్నారు.

నేత్రదానం

కళ్యాణ్‌నగర్: తాను మరణించినా నేత్రదానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన గొప్ప వ్యక్తి రెడ్డి సమ్మయ్య అని లయన్స్‌క్లబ్ ఆఫ్ లెజెండ్ అధ్యక్షుడు పొన్నం విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం సమ్మయ్య సంస్మరణ సభ సందర్భంగా అభినందన పత్రాన్ని అతని కుమారుడు లింగమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం విజయ్‌కుమార్ మాట్లాడుతూ అవయవదానంపై సదాశయ ఫౌండేషన్ చేసున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నామని శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, టీ శ్రావణ్‌కుమార్, శైలేందర్, కాశీనాథ్, సుధీర్, మల్లేష్, వాసు, చంద్రమౌళి, రాజమౌళి, రాంచందర్, రాము, గణేష్, సదానందం పాల్గొన్నారు.

ఒత్తిడిపై నియంత్రణ.. నిరంతర సాధన..

● క్యారమ్స్‌లో విజయానికి సోపానాలు..!

జ్యోతినగర్ : ఒత్తిడిని అధిగమించే లక్షణం, ఏకాగ్రత, నిరంతర సాధన చేస్తే క్యారమ్స్ ఆటలో విజయాలు సాధించ వచ్చు. వ్యక్తిగత స్కిల్ గేమ్‌గా గుర్తింపు ఉన్న క్యారమ్స్‌లో రాణించాలంటే కేవలం ఆటలో మెలకువలు నేర్చుకోవడమే కాకుండా మానసిక ఒత్తిడిని తట్టుకొని ఏకాగ్రతతో వ్యవహరించాల్సి ఉంటుందని పలువురు క్యారమ్స్ ఆటగాళ్లు, క్రీడా సంఘం ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు.

మనసు, శరీరంపై నియత్రణ సాధించగలిగితే క్యారమ్స్ ఆటలో పైకి ఎదగవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఆడుకునే అవకాశమున్న ఈ ఇండోర్ గేమ్‌కు మన రాష్ట్రంలో మంచి ప్రాచుర్యం ఉందంటున్నారు. ఎన్టీపీసీ రిక్రియేషన్ క్లబ్ లో జరుగుతున్న రాష్ట్ర సీనియర్ క్యారమ్స్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారుల అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి.



క్యారమ్స్ ఆడుతున్న క్రీడాకారులు

క్యారమ్స్ అంటే నాకిష్టం..

- ఐ.సౌమ్య, బెల్లంపల్లి



క్యారమ్స్ అంటే నాకిష్టం. రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతూ క్యారమ్స్ ఆట నేర్చుకున్నాను. ఇప్పటి వరకు జిల్లా, రాష్ట్రస్థాయి టోర్నమెంట్లలో పాల్గొని బహుమతులు గెల్చుకున్నాను. ఇంకా ప్రాక్టీస్ చేసి జాతీయ స్థాయిలో మంచి క్యారమ్స్ క్రీడాకారిణిగా పేరు

నిత్యం సాధన ఉంటేనే రాణిస్తాం..

- మౌనిక, జాతీయ ప్లేయర్, గోదావరిఖని



క్యారమ్స్‌లో నిరంతరం ప్రాక్టీస్ చేస్తేనే రాణించకలుగుతాం. సాధనతో పాటు మెళకువలు నేర్చుకోవాలి. నేను గతంలో ఆదిలాబాద్ జిల్లా(బెల్లంపల్లి) తరుపున జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి టోర్నమెంట్లలో పాల్గొన్నాను. 2012 జాతీయ క్యారమ్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నారు. అయితే పెళ్లి చేసుకోవడంతో మూడు, నాలుగేళ్ల గ్యాప్ వచ్చింది. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా తరుపున స్టేట్ క్యారమ్స్ టోర్నమెంటులో పాల్గొంటున్నారు.

20 ఏళ్లుగా క్యారమ్స్ ఆడుతున్నాను..

- గిరిధర్, వెటరన్ ఆటగాడు, హైదరాబాద్



20 ఏళ్లుగా క్యారమ్స్ ఆడుతున్నాను. ఈ ఆట వల్ల నాకు ఉపాధి దొరకడంతో పాటు జీవితంలో ఏదైనా సాధించ వచ్చనే ఆత్మవిశ్వాసం ఏర్పడింది. క్యారమ్స్ ఆట నాలో ఏకాగ్రత, స్ట్రెస్‌ను తట్టుకునే మానసిక బలం లభించింది. జాతీయస్థాయి పోటీలతో పాటు ఎన్నో టోర్నమెంట్లలో పాల్గొని విజయాలు సాధించాను.

పీఈటీగా పని చేస్తూ క్యారమ్స్ ఆడుతున్నా..

- ఎస్.పి.శ్వేత, హైదరాబాద్



చిన్నతనం నుంచి క్యారమ్స్ ఆడుతున్నాను. ఇప్పటి వరకు పలు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో హైదరాబాద్ తరుపున ఆడాను. స్కూల్‌లో పీఈటీగా పని చేస్తూ ఇప్పటికీ క్యారమ్స్ టోర్నమెంట్లలో పాల్గొంటున్నారు. పిల్లలకు ఆట నేర్పించడంతోపాటు తాను ప్రతి రోజు క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తాను.

ప్రతి ఇంటికి నల్లా కనక్షన్లు ఇవ్వాలని వినతి



సహచర కార్పొరేటర్లలతో మేయర్‌కు వినతిపత్రం ఇస్తున్న స్టాలిన్

యైటింక్లయిన్‌కాలనీ: 40వడివిజన్ పరిధిలోని అన్ని ఏరియాలకు ఇంటింటికి నల్లా కనక్షన్లు ఇవ్వాలని కార్పొరేటర్ స్టాలిన్‌గౌడ్ బుధవారం మేయర్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. కాలనీలోని ఇతర ప్రాంతాలకు నల్లా కనక్షన్లు ఇచ్చిన కార్పొరేషన్ యంత్రాంగం తారకరామనగర్, భాస్కర్‌రావున గర్‌లకు నీటిసరఫరా కోసం పైప్‌లైన్ వేయలేదని తెలిపారు. 200కుటుంబాలకు పైగా నివసిస్తున్న ఈప్రాంతంలో సింగరేణి పబ్లిక్ నల్లాలే ఆధారంగా ఉన్నట్టు స్టాలిన్ తెలిపారు. అమృత్ పథకంలో ఈరెండు ప్రాంతాల ను చేర్చాలని, రెండు ఏరియాలకు పైప్‌లైన్ వేసేలా అవసరమైన నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. స్టాలిన్‌తో పాటు కార్పొరేటర్లు మారుతి, వనం శివానందం, నాయిని శేఖర్, మేకల సమ్మయ్యలు మేయర్‌ని కలిసిన వారిలో ఉన్నారు.

ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు

కోల్‌సిటీ: పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ఆధ్వర్యంలో వివిధ సంస్థల సహకారంతో ఉచితంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నటు రామగుండం మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, మెప్మా జిల్లా పీడీ, కార్పొరేషన్ కమిషనర్ జాన్‌శామ్‌సన్ ఒకప్రకటనలో తెలిపారు. హెటిరోలాబ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఎస్ఎస్‌సీ, ఇంటర్, బీఎస్‌పీ, బీఫార్మసీ అర్హత ఉన్న వారికి మాన్యుఫాక్యరింగ్ అసిస్టెంట్ కోర్సు, బీఫార్మసీ, ఎంఎస్‌సీ అర్హత ఉన్న వారికి క్వాలిటీ కంట్రోల్ కెమిస్ట్, క్వాలిటీ అస్యూరెన్స్ కెమిస్ట్, క్వాలిటీ కంట్రోల్ కెమిస్ట్ ఇన్ మైక్రోబయోటరీ, బీటెక్ మెకానికల్ అర్హత ఉన్న వారికి మెకానికల్ అండ్ క్వాలిటీ టెక్నిషియన్, బీకాం, ఎంకామ్, ఎంబీఏ(హెచ్ఆర్ మార్కెటింగ్, ఫైనాన్స్) అర్హతలున్న వారికి మేనేజ్‌మెంట్ ట్రైనీలుగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తారని వారు తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 25సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులని తెలిపారు. అలాగే ఐసీఐసీఐ అకాడమీ ఆఫ్ స్కిల్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇంటర్ నుంచి డిగ్రీ అర్హత ఉన్న వారికి ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్, ఎస్ఎస్‌సీ ఆపై అర్హత ఉన్న వారికి సెల్లింగ్ స్కిల్స్ కోర్సులలో శిక్షణ పొందవచ్చునని తెలిపారు. దుర్గా సాఫ్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో బీటెక్, బీకాం కంప్యూటర్స్, బీసీఏ, బీఎస్‌సీ కంప్యూటర్స్, ఎంఎస్‌సీ కంప్యూటర్స్, ఎంసీఏ విద్యార్హతలున్న వారికి కోర్స్ అండ్ అడ్వాన్స్‌డ్ జావా, టెస్టింట్ టూల్స్‌లో శిక్షణ ఇస్తారని వారు తెలిపారు. వివరాలకు రామగుండం కార్పొరేషన్ పరిధిలోని వారు 70134 68745, 9701385455, పెద్దపల్లి నగర పంచాయతీ పరిధిలోని వారు 9701385451, 9705639226లో సంప్రదించాలని కోరారు.

ఆర్జీ-2లో స్వచ్ఛ పక్వాడ

యైటింక్లయిన్‌కాలనీ: స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆర్జీ-2 ప రిధిలోని ఓసీపీ-3తో సహా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లపై అధికారులు, కార్మికులు స్వచ్ఛ్‌పక్వాడ ప్రతిజ్ఞలు చేశారు. జీఎం కార్యాలయం, సెక్టార్-3 డిస్పెన్సరీ, సింగరేణి పాఠశాలల్లో జీఎం విజయబాబు పాల్గొన్నారు. ఓసీపీ-3, 7ఎల్ఈపీల్లో కార్మికులచేత అధికారులు స్వచ్ఛ్ పక్వాడ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఓటూ జీఎం రవీందర్, డీజీఎం ఎన్‌వీ రావు, మెడికల్ అధికారి శ్రీనివాస్, ఓసీపీ-3లో పీఓ రమేష్, మేనేజర్ వెంకటయ్య, కార్మిక సంఘాల నాయకులు నాగేశ్వర్, రామయ్య, 7ఎల్ఈపీలో మేనేజర్ నర్సింహారావు, సేఫ్టీ అధికారి రాజేందర్‌రెడ్డి, పిట్‌సెక్రటరీలు కొ ప్పుల స్వామి, పెరుమయ్యలతో పాటు కార్మికులు పాల్గొన్నారు. ఆర్జీ-3 పరిధిలోని ఓసీపీ-1లో స్వచ్ఛ పక్వాడాను పురస్కరించుకుని ప్రాజెక్టు సైట్ ఆఫీస్‌లో కార్మికులను పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. పీఓ శ్రీనివాసరావు, పీఈ కిషన్, పిట్ సెక్రటరీ కొలిపాక మురళి, కార్మికులు పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్‌తోనే సమస్యలు పరిష్కారం

గోదావరిఖని: సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు హెచ్ఎంఎస్‌తోనే పరిష్కారం అవుతాయని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు బుధవారం ఆర్జీ-1 జీడీకే 11వ గనిపై గేట్ మీటింగ్ నిర్వహించారు. వివిధ కార్మిక సంఘాల నుంచి 32మంది కార్మికులు యూనియన్‌లో చేరారు. రియాజ్ అహ్మద్ వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. నాయకులు యాదగిరి సత్తయ్య, ఖ య్యూం, రాజేశం, కేశ్రీనివాస్, సాగర్, కిష్టయ్య, మల్లేషం, శంకరయ్య నరేష్ పాల్గొన్నారు.

కేసు నమోదు

కోల్‌సిటీ: గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని రీగల్‌షూమార్టు వద్ద ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ అఫ్జల్‌ను అటకాయించి విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదుపై వన్‌టౌన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. తోపుడుబండ్ల వ్యాపారులను బండ్లు పక్కకు పెట్టమన్నందుకు తనపట్ల దురుసుగా ప్రవర్తించారని అఫ్జల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ముగ్గురు వ్యాపారులపై కేసు నమోదు అయ్యింది.

సినిమా గైడ్

రాజేష్	:	లై
ఊర్వశి	:	జయజానకినాయక
శ్రీనివాస	:	నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక	:	ఫిదా

ఐఎన్‌టీయూసీలో చేరికలు

గోదావరిఖని: వివిధ యూనియన్లకు చెందిన పలువురు నాయ కులు బుధవారం సింగరేణి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్‌టీయూసీ)లో చేరారు. ఆర్జీ-1 ఏరియా వర్క్‌షాపులో జరిగిన కార్యక్రమంలో యూనియన్ ప్రధానకార్యదర్శి జనక్‌ప్రసాద్ వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీజీకేఎస్ అసమర్థత వల్ల అనేక సమస్యలు పరిష్కరించబడక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. మైనింగ్ స్టాఫ్, క్లరికల్ సిబ్బంది, ఈపీ ఆపరేటర్లు, ఎస్అండ్‌పీసీ, ట్రేడ్స్‌మెన్, పారామెడికల్ తదితర కార్మికులకు సంబంధించిన క్యాడర్ స్కీమ్ అమలు చేయలేక పోయారని విమర్శించారు. అవగాహన లేకుండా టీబీజీకేఎస్ చేసుకున్న ఒప్పందం వల్ల పారామెడికల్ సిబ్బంది తీవ్రంగా నష్టంపోయారన్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం యాజమాన్యం తొత్తుగా మారిన టీబీజీకేఎస్‌కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు నర్సింహారెడ్డి, గుమ్మడి కుమారస్వామి, శ్రీనివాస్, సదానందం, జగన్, సాగర్, నర్సయ్య, రాజేందర్, సామెల్, అల్లావుద్దీన్ పాల్గొన్నారు.



కండువాలు కప్పుతున్న జనక్ ప్రసాద్

సీఐటీయూ ఆధ్వర్యంలో గనులపై నిరసన



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని: సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లీన్ మార్చకుండా, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించడాన్ని ఖండిస్తూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్జీ-1 ఏరియాలని అన్నీ గనులు, డిపార్ట్‌మెంట్లపై నిరసన తెలిపింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుటు టీ రాజారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో అన్నీ కార్మికసంఘాలు పోరాటం చేస్తున్నప్పటికీ పట్టించుకోకుండా ఎన్నికలు నిర్వహించడం కార్మికులను మోసం చేయడమేనన్నారు. ఎన్నికలు నిర్వహిస్తే కోడ్ ఆఫ్ డిసిప్లీన్, డిపెండెంట్ సమస్యలను శాశ్వతంగా సమాధి కట్టడమేని పేర్కొన్నారు. 10వ వేతన ఒప్పందం జరుగుతున్న చర్చల్లో కేంద్ర ప్రభుత్వం, ప్రైవేట్ బోర్డు డైరెక్టర్ల జోక్యం చేసుకుని వేతనాలు, అలవెన్సులు పెంచవద్దని ఒత్తిడి తీసుకు రావడంలో చర్చల్లో ప్రతిష్ఠంభన ఏర్పడిందన్నారు. వేతన ఒప్పందం ఆలస్యంపై అసహనంతో ఉన్న కార్మికులు పోరాటాలకు దిగకముందే ఒప్పందం పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయా గనుల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరహరిరావు, మెండె శ్రీనివాస్, రాములు, సత్తయ్య, మహేష్, బీ రాములు, కిషన్, కృష్ణ, వెంకటేష్‌బాబు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ధర్మారం : ప్రత్యేక నిధులతో రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా రెడ్డి ఐక్యవేదిక కన్వీనర్ బద్దం అజయ్‌పాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా రెడ్డి ఐక్యవేదికను ఏర్పాటు చేసి చేసి సమష్టిగా పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. విద్యా, ఉద్యోగాల్లో వయో పరిమితి సడలించి 10 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను రెడ్డి కులస్థులకు వర్తింపజేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక గురుకుల విద్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో రెడ్డి నాయకులు అన్నెడ నర్సింహారెడ్డి, యాల్ల తిరుపతిరెడ్డి, వన్నెల వెంకట్‌రెడ్డి, సామ ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ పునరుద్ధరించాలి

ఎలిగేడు : సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు గాజుల బాలకృష్ణ, రాంమోహన్, భీమయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీలో సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న నల్ల బ్యాడ్జీలతో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టే వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెన్షన్ ప్రభుత్వం వేసే భిక్ష కాదాని, అది ఉద్యోగుల హక్కు అని అన్నారు. ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపేందుకు ఉపాధ్యాయులుందరూ సెప్టెంబర్ 1న సంఘటితంగా వచ్చి నల్లబ్యాడ్జీలతో చేపట్టనున్న ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కాల్వశ్రీరాంపూర్‌లో పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీఎస్‌సీపీఎస్‌ఈ నాయకులు

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్ : తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ శాఖ జిల్లా అధ్యక్షుడు చిలువేరు సదాశివ మాట్లాడుతూ పాత పెన్షన్ సాధనకోసం సామూహిక సెలవు వాల్‌పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 1న ఉద్యోగ, ఉపాధ్యాయుల సామూహిక సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో జరిగే నిరసన దీక్షలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు మహేందర్, హరికృష్ణగౌడ్, మహేందర్, శివ, రాజేందర్, శ్రీధర్, రమేష్, చారి, రవీందర్, వెంకటస్వామి, రవి, ప్రవీణ, రజిత, సరిత, స్వరూప, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి : తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు పరిచేందుకు సెప్టెంబర్ 1ని ప్రవేశ పెట్టిన రోజును పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ బుధవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఆ రోజు ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపాలన్నారు. కార్యక్రమంలో బీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి జంగం అంజన్‌బాబు, ఎస్‌టీయూ నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, రాజు, సత్యనారాయణ, మహేష్, శ్రీనివాస్, రాజు, రమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల : ఉపాధ్యాయులను నట్టేట ముంచే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకించాలని డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నరహరి అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో బుధవారం డీటీఎఫ్ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహదినంకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరహరి మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న ఉపాధ్యాయులందరు సామూహిక సెలవుపెట్టి కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కిషోర్‌కుమార్, రవీందర్, జనార్ధన్, అక్బర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలు ప్రారంభం

ఎలిగేడు : మండల కేంద్రంలో బుధవారం మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీలను ఎంఈఓ కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అండర్ 14, 17 ఏళ్ల విద్యార్థులందరు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాలన్నారు. ఈ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరకదారుఢ్యం పెంపొందుతున్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయిలో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగి తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మండిగ రాజనర్సు, కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, ఎస్‌ఎంసీ చైర్మన్ తిరుపతిగౌడ్, ఇన్‌చార్జి హెచ్‌ఎం దామోదర్, పీఈటీలు వీరన్న, సత్యనారాయణ, సంతోష్, ఎలిగేడు, సుల్తాన్‌పూర్, ధూళికట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్: గ్రామీణ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న ఈ క్రీడలు మూడురోజులపాటు జరుగుతాయి. బుధవారం బాలికలకు, గురువారం బాలురకు శుక్రవారం బాలబాలికలకు అథ్లెటిక్ పోటీలు నిర్వహిస్తారు. తొలి రెండు రోజులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడలను ఆడిస్తారు. ఈ సందర్భంగా అధికారులు క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. ఎంఈఓ రామగిరి నర్సింగం, ఎస్‌ఐ రాజు, హెచ్‌ఎం కరుణాదేవి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సూర శ్యాం, టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ బుర్ర శ్రీనివాస్, స్పోర్ట్స్‌క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ఉపసర్పంచ్ అల్లెంకి శ్రీనివాస్, పీఈటీలు అంతటి శంకరయ్య, దాసరి రమేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

జోరుగా వినాయక విగ్రహాల విక్రయం

● మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసిన విద్యార్థులు

ధర్మారం : ధర్మారం మార్కెట్‌లో జోరుగా వినాయక విగ్రహాల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అన్ని దుకాణాల్లో ప్లాస్టిక్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన వినాయక విగ్రహాలు అలరిస్తున్నాయి. వంద రూపాయల నుంచి 10వేల రూపాయల విలువ చేసే విగ్రహాలు మార్కెట్‌లో ఉన్నాయి. విగ్రహాలు ప్రతిష్టించేందుకు నిర్వాహకులు ఆయా వీధుల్లో మండపాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.



విద్యార్థులు తయారుచేసిన మట్టి విగ్రహాలు

మట్టి విగ్రహాలపై విద్యార్థుల అవగాహన..

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజించాలని ప్రతి యేటా సాయిమణికంఠ పాఠశాల విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. విగ్రహాల ప్రతిష్టాపనకు వారం రోజుల ముందు నుంచే విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. మట్టి వినాయక విగ్రహాలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

ఆరేళ్ల నుంచి మట్టి విగ్రహం ప్రతిష్టాపన

- రమాదేవి, సాయిమణికంఠ విద్యాసంస్థల చైర్మన్



ఆరేళ్ల నుంచి వరుసగా మా పాఠశాలలో మట్టితొ తయారు చేసిన వినాయక విగ్రహాను పాఠశాల ఆవరణలో ప్రతిష్టించి పూజిస్తున్నా. ఉత్సవాలకు ముందు వారం రోజుల పాలు విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేసి అవగాహన కల్పిస్తారు.

15 ఏళ్ల నుంచి విగ్రహాలను అమ్ముతున్నా..

దూడ సతీష్, వ్యాపారి, ధర్మారం



15ఏళ్ల నుంచి రంగులతో ఉన్న వినాయక విగ్రహాలను అమ్మకాలు చేస్తున్నా. ప్రతి యేటా ఇవే ఎక్కువగా విగ్రహాలు సాగుతున్నాయి. వంద రూపాయల నుంచి రూ. 10వేల వరకు విలువ చేసే వినాయక విగ్రహాలు ఉన్నాయి.

కాలుష్య రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

సుల్తానాబాద్: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రతీ ఇంట్లో మట్టితో తయారు చేయబడిన విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాడాలని విద్యుత్ శాఖ ఏఈ వెంకట్ నారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక నెహ్రూ విగ్రహం చౌరస్తా వద్ద బుధవారం మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని దాతలు, శ్రీవాణి విద్యా సంస్థల అదినేత రేకులపల్లి విజయ్‌కుమార్, అల్లెంకి సత్యనారాయణ, ఎంపీటీసీ పల్లా సురేష్, వైకుంఠం తదితరుల చేతుల మీదుగా ప్రారంభించారు. బీజేపీ నాయకులు తుమ్మ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గత మూడేళ్ల నుంచి ఈ విగ్రహాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుండగా ఏఈ వెంకటనారాయణ అందించిన ప్రోత్సాహంతో ఈ ఏడాది 1500 విగ్రహాలను, ప్రజలకు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఎఈ వెంకట్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించడం అన్నింటికీ శ్రేయస్కరమని, వచ్చే ఏడాది ప్రతీ ఇంటికి ఈ విగ్రహాలను అందించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు, మహిళలు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి..

జూలపల్లి : పర్యావరణాన్ని పరిరక్షించేందుకుగాను ప్రతి మండపంలోను మట్టి గణపతులను ప్రతిష్టించాలని మీ కోసం ఫౌండేషన్ అధ్యక్షుడు కోడూరి మహేశ్ మండల ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం మండల కేంద్రంలోమాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల జలవనరులు కలుషితమై పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతుందన్నారు. మట్టి గణపతులను ప్రతిష్టించి ఆదర్శంగా నిలువాలన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

ధర్మారం : మండల కేంద్రంలో 476 సర్వే నంబర్‌లో గల ప్రభుత్వ భూమిని జడ్పీటీసీ నార బ్రహ్మయ్య ఆక్రమించుకుని ప్రహరీ నిర్మించుకున్నాడని ఆరోపిస్తూ బుధవారం తహసీల్దార్‌కు ఉపసర్పంచ్ సలాది చంద్రయ్య ఫిర్యాదు చేశారు. విచారణ చేసి చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

ధర్మారం : మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆవుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గంధం మహిపాల్, ఏదుల్లా అంజయ్య, రెవెల్ల తిరుపతి, కాంపెల్లి పోచయ్య, ప్రధాన కార్యదర్శిగా సాగంటి కొండయ్య, కార్యదర్శులుగా తోడేటి చందు, దాడి రాజేశం, మంద సంపత్, సంయుక్త కార్యదర్శులుగా గంగాధర తిరుపతి, పాలగాని రాజమల్లు, ప్రచార కార్యదరుల్శుగా నార లక్ష్మణ్, కాల్వ రవి, కోశాధికారిగా ముత్యాల వీరస్వామి, మరో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సుల్తానాబాద్‌లో 1 నుంచి జూడో పోటీలు

సుల్తానాబాద్: జూడో, రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ పోటీలను సెప్టెంబర 1నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా జూఓ అసోసియేషన్ అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెంగని రంజిత్‌కుమార్, సిలివేరు మహేందర్‌లు తెలిపారు. సుల్తానాబాద్‌లో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూడో పోటీలను పురస్కరించుకుని ఈ నెల 26న కరీంనగర్‌లో బాలబాలికలకు(సబ్‌జూనియర్స్)అండర్ 11 నుంచి 15 ఏళ్ల వయస్సు విభాగంలో ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇరవై ఐదు కిలోల లోపు నుంచి 55 కిలోల పైబడిన బాలబాలికలకు వేర్వేరుగా ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు వచ్చే నెల 1 నుంచి 3 వరకు సుల్తానాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ జూడో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనాలన్న ఆసక్తిగల వారు తమ వయసు ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు జిరాక్స్‌లతో కరీంనగర్‌లో ఈనెల 26న జరిగే ఎంపిక పోటీలకు హాజరుకావాల్సిందిగా కోరారు. వివరాల కోసం 9949830494 సెల్ నెంబర్ ద్వారా సంప్రదించాలన్నారు.

మహిళల రక్షణ కోసం హాక్‌ఐ సేవలు

సుల్తానాబాద్: మహిళల రక్షణ కోసం హాక్‌పై సేవలను వినియోగించుకోవాలని ఎస్‌ఐ రాజు అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలో బుధవారం మహిళలు, విద్యార్థినిల, యువతుల రక్షణ కోసం పోలీస్ శాఖ కల్పిస్తున్న అవకాశాలను, అత్యవసర సేవలను గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడారు. పిన్సిపాల్ బండారి కమలాకర్, సదానందం పాల్గొన్నారు.

హరితహారాన్ని యజ్ఞంలా చేపట్టాలి

ఎలిగేడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభించిన మూడో విడత హరితహార కార్యక్రమాన్ని యజ్ఞంలా చేపట్టాలని ఈజీఎస్ ఏపీడీ కృష్ణ, మండల హరితహార ప్రత్యేక అధికారి రాజీవీరు అన్నారు. ర్యాకల్‌దేవుపల్లిలో బుధవారం మొక్కలు పంపిణీ చేసి కాలువల గట్లను పరిశీలించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ వేణుగోపాల్‌రావు, ఏఓ డేవిడ్‌రాజు, ఏఈఓ రమేష్, అనిల్‌కుమార్, ఎంసీఓ వంగ శ్రీధర్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సాగర్, సంపత్ పాల్గొన్నారు.

అనాథ బాలికలు కస్తూర్బాగాంధీలో చేరిక

ధర్మారం: మండల కేంద్రంలో ఇటీవల తల్లిదండ్రులు మృతి చెందడంతొ అనాథలుగా మారిన రమ్య, అఖిల అనే బాలికలను బుధవారం స్థానికి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చేర్చుకున్నారు. గత 10ఏళ్ల క్రితం తండ్రి మృతి, తల్లి ఇటీవల అనారోగ్యంతొ మృతి చెందడంతొ అనాథలుగా మారిన అక్కా చెల్లెళ్లను ధర్మారంకు చెందిన పలువురు యువకులు స్థానిక కస్తూర్బాగాంధీలో చేర్పించారు. 9వతరగతిలో చేర్చుకున్నట్టు ప్రధానోపాధ్యాయరాలు విజయలక్ష్మి తెలిపారు.

శ్రీధర్‌బాబు అరెస్టు అమానుషం

ఎలిగేడు : మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును అరెస్ట్ చేసి కాంగ్రెస్ నాయకులపై లాఠీచార్జి చేయడం అమానుషమని డీసీసీ కార్యదర్శి గర్రెపల్లి రాజేశం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. నాయకులు మామిడాల రమేష్, గంధం విక్రం, శ్రీనివాస్, బాలసాని పర్శరాములు గౌడ్, మాజీ సర్పంచ్ తూడి మురళీ, నెరెళ్ల పోచయ్య, కవ్వంపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు డిప్యూటీ తహసీల్దార్ల బదిలీ

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో పని చేస్తున్న ముగ్గురు డిప్యూటీ తహసీల్దార్లను బదిలీ చేస్తూ బుధవారం రాత్రి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయం కేఆర్‌సీసీలో పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ ఆర్. శ్రీనివాస్‌ను పెద్దపల్లి సివిల్ సప్లయి డిటీగా బదిలీ చేశారు. డీబీసీఎస్ వినయ్‌కుమార్‌ను కమాన్‌పూర్ డీటీగా బదిలీ చేశారు. అక్కడ పని చేస్తున్న కె.రమేష్‌ను పెద్దపల్లి ఆర్డీఓ కార్యాలయానికి బదిలీ చేశారు.

ఉత్కంఠభరితంగా క్యారమ్స్ టోర్నమెంటు



ప్రీ క్వార్టర్ ఫైనల్ ఆడుతున్న వరల్డ్ చాంపియన్ శ్రీనివాస్

జ్యోతినగర్ : ఎన్టీపీసీ రిక్రియేషన్ క్లబ్‌లో జరుగుతున్న స్టేట్ సీనియర్ క్యారమ్స్ టోర్నమెంటు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నది. మూడవ రోజు బుధవారం సీడెడ్ ఆటగాళ్లు తమ ప్రత్యర్థులపై విజయం సాధించి మరుసటి రౌండ్‌కు దూసుకు వెళ్లారు. అయితే ఎస్.రమేష్, హకీంలు చెరో బ్లాక్ స్లామ్ చేయడం మూడో రోజు విశేషం. ఈ ఇద్దరు తమ రౌండ్ మ్యాచుల్లో స్ట్రయికింగ్ ప్రారంభించి గేమ్‌ను పూర్తి చేశారు.

నాలుగో రౌండ్ ఫలితాలు...

ఎం.ఎ.హకీం 25-00, 25-00 స్కోరుతో ముజఫ్ఫర్‌పై, మధుకర్‌పై మహేశ్, ఒ.మహేశ్‌పై జహీర్, ఉదయ్‌పై జాఫర్, విజయ్‌పై సూర్యప్రకాష్, ముళికృష్ణపై జయకుమార్, మొయిజుద్దీన్‌పై కె.శ్రీనివాస్(వరల్డ్ చాంపియన్), మహిళ సింగిల్స్‌లో ఆమనిపై ఉషారాణి, ప్రియాంకపై స్వాతి, మల్లికపై సౌమ్య(బెల్లంపల్లి), కె.అశ్వినిపై సునీత విజయం సాధించారు. కాగా, గురువారం పురుషుల సింగిల్స్, డబుల్స్, మహిళలు, వెటరన్ సింగిల్స్ సెమీ ఫైనల్, ఫైనల్ పోటీలు జరుగుతాయి. మధ్యాహ్నం విజేతలకు బహుమతులను అందజేస్తారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఓదెల: ఎండు తెగులు సోకి పత్తిపంటలను కోల్పోయారని, నష్టపరిహారం రైతులకు చెల్లించే వరకు ప్రభుత్వాన్ని వదలమని మాజీ ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని జీలకుంట, గూడెం, ఇందుర్తి గ్రామాల్లో ఎండుతెగులు సోకి వందలాది ఎకరాల్లో కుళ్లిపోయిన పత్తిపంటలను బుధవారం టీడీపీ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పత్తిపంటకు తెగులు వచ్చి రైతులు తీవ్ర నష్టాలకు గురైతే కనీసం సర్వే చేయకుండా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంట రాములు, నాయకులు చొప్పరి రాజయ్య, పడాల రాజు, మత్స నాగరాజు, మోతే బుచ్చిరెడ్డి, నేదునూరి రవీందర్, నోముల సాగర్‌రెడ్డి, బొంగోని శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను నియమించాలి

పెద్దపల్లి కల్చరల్: జిల్లాలోగల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులను వెంటనే భర్తీ చేయాలని రామగుండం 39వ డివిజన్ కార్పోరేటర పాలిత్య రవినాయక్ బుధవారం జిల్లా గిరిజన సంక్షేమాధిపతికి ఒక వినతిపత్రం అందించారు. జిల్లాలో కన్నాల, బసంత్‌నగర్, ధర్మారం, లంబాడి తండాలలో ఎక్కువగా గిరిజనులు ఉన్నారని వారి పిల్లలకు ఆంగ్లమాధ్యమంలో బోధన అవసరమన్నారు. ఇదే విషయమై ఆర్‌టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణకు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

పెద్దపల్లి టౌన్: పట్టణంలోని బండారికుంటకుచెందిన బొంకూరి జ్యోతికి టీటీఆర్ ఫౌండేషన్ సభ్యులు రూ.2వేల చెక్కును బుధవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బొంకూరి ప్రవీణ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆ ఫౌండేషన్ అధ్యక్షుడు తిరుపతిరావు ప్రతి నెల రెండు వేల రూపాయలను అందిస్తామని హామీ మేరకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. పిట్ట భాస్కర్, సల్వాజి తిరుమల్‌రావు, బొంకూరి మధు, తిర్రి అభినవ్, పడాల సాయి లక్ష్మన్, బొడ్డుపల్లి చైతన్య, బంక గౌతమ్, బాబుల్, అజయ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ మళ్లీ నిర్వహించాలి

● మాజీ మంత్రి శ్రీధర్ బాబు



శ్రీధర్‌బాబును పరామర్శిస్తున్న విజయరమణారావు, మక్కాన్‌సింగ్

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: కాళేశ్వరం ప్రాజెకు వల్ల పర్యావరణంపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమానికి ముందు పాటించాల్సిన విధివిధానాలను పాటించలేదని, కొత్తగా షెడ్యూల్ ప్రకటించి మళ్లీ ప్రజాభిప్రాయసేకరణ చేపట్టాలని మాజీ మంత్రి డి శ్రీదర్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ రాజీవ్‌శర్మకు లేఖ పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తుందని, టీఆర్ఎస్ పార్టీ పోలీసుల ద్వారా సాధారణ ప్రజలను, రైతులను భయబ్రాంతులకు గురి చేస్తున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. నష్టపరిహారం కోసం చేస్తున్న శాంతి యూత ఆందోళనలను అణిచివేస్తున్న వైనాలు చూస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. మెదక్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాలో ఇవి స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. భారీ సాగునీటి పారుదల ప్రాజెక్టు వల్ల పర్యావరణం మీద రకరకాల దుష్ప్రభావం ఉంటుందన్నారు. అడవుల వినాశనం, వన్యప్రాణుల అదృశ్యం, ఆదివాసీల స్థాన భ్రంశం, పెరిగిన పేదరికం, వలసలు, సహజ వృత్తులు కనుమరుగు కావడం, వరదలు పెరగడం, నదిప్రవాహంలో తీవ్ర మార్పులు వంటివి సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. నీరు, భూమికి సంబంధించిన పరిమాణం, నాణ్యతలో తీవ్ర దుష్ప్రభావం, ప్రకృతి, సామాజిక పరిస్థితుల మీద దీర్ఘకాలిక, యధాస్థితికి రాలేని తీవ్ర వ్యతిరేక మార్పులు సంభవిస్తాయని పేర్కొన్నారు. కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు మీద చేసిన పర్యావరణ ప్రభావ నివేదికలో ఈ మార్పులు వస్తాయని ఒప్పుకున్నా దానికి తగ్గ వివరాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. భారీ డ్యాములు కట్టడం వల్ల నది పర్యావరణంలో అనేక వైవిధ్యమైన మార్పులు వస్తాయని వీటిలో జీవసంబంధ, భౌతిక, రసాయన మార్పులు జరుగుతున్నాయన్నారు. ఇటీవల ఎస్సారెస్పీ డ్యాంలో భారీ ఎత్తున చేపలు చనిపోయాయని పేర్కొన్నారు. 2011 జాతీయ ఘణన లెక్కలు తీసుకున్నామని చెపుతున్న నివేదిక తెలంగాణ సమగ్ర సామాజిక సర్వే 2014 లెక్కలు ఎందుకు తీసుకోలేదని ఆయన ప్రశ్నించారు. ప్రజాభిప్రాయ సేకరణకు ముందు విస్తృత ప్రచారం చేయలేదని తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ షెడ్యుల్ ప్రకటించాలని పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారి ప్రతినిధి శశిభూషణ్ కాచే ప్రజాభిప్రాయసేకరణ మళ్లీ చేపట్టాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

టీఆర్ఎస్ పార్టీ అహంకారానికి నిదర్శనం..

కలెక్టరేట్: కాళేశ్వరం ప్రాజెక్టుపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన రైతులపై దాడి చేసి అరెస్టులు చేయడం టీఆర్ఎస్ పార్టీ అహంకార పాలనకు నిదర్శనం అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు అన్నారు. బుధవారం రెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన శ్రీదర్ బాబును కాంగ్రెస్ నాయకులను, రైతులను అరెస్ట్ చేసి పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజాభిప్రాసేకరణ, ప్రాజెక్టు కట్టక ముందే జరుగాలని కానీ సంవత్సరం తరువా జరగడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. గొడవలో గాయపడ్డ జిల్లా భూసేకరణ బాధితుల సంఘం అధ్యక్షుడు ఉపట్ల శ్రీనివాస్‌కు తీవ్రంగా ఇబ్బంది పడి స్రొహకొల్పోయినాడు. అయినను ప్రేవేట్ వైద్యులను పిలిచి వైద్యపరీక్షలు చేసి ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. కొత్త శ్రీనివాస్‌కు కూడా తలకు తీవ్రగాయాలు కావడంతో కొట్టిన వారిపై కేసు నమోదు చేయాలని బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అలాగే పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో అరెస్ట్ చేసి ఉంచిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబును చూడటానికి ప్రజలు అధికసంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. మమల్ని అరెస్ట్ చేయండి లేదా శ్రీధర్‌బాబును విడిచి పెట్టాలి డిమాండ్‌చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట రాస్తారోకో చేస్తూ రోడ్డు నిర్భంధం చేశారు. పోలీసులు ఎంతో సర్థిచెప్పిన, రైతులు కాంగ్రెస్ నాయకులు వినలేదు. మూడు గంటల పాటు నిరసన తెలియజేశారు. అనంతరం డీసీపీ విజేందర్‌రెడ్డి, వచ్చి మాజీ మంత్రి శ్రీధర్ బాబు ఇతర కాంగ్రెస్ నాయకులను పిలిచి మాట్లాడిన అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్ట్ అయిన వారిలో జడ్పీటీసీలు ఊట్ల రమాదేవి, యాట దివ్యరెడ్డి, ఉప్పట్ల ఎంపీటీసీ సంతోషి, అంతటి అన్నయ్య గౌడ్, మల్లారెడ్డి, ఈర్ల కొమురయ్య, పెద్దెల్లి ప్రకాష్, భూషనవేన రమేష్‌గౌడ్, పడాల కొమురయ్య, మంథని నర్సింగ్, శశిభూషన్‌కాచే, కనుకుంట్ల సదానందం, కాడార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం..

మాజీ మంత్రి శ్రీధర్‌బాబు ఇతర కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మంథని నర్సింగ్, ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

శ్రీధర్‌బాబుకు సంఘీభావం తెలిపిన నాయకులు

అరెస్ట్ అయిన మాజీ మంత్రి శ్రీధర్‌బాబును పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌లో మాజీ శాప్ చైర్మన్ మక్కన్‌సింగ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణారావులు వేర్వేరుగా కలిశారు. ప్రతిపక్ష పార్టీలపై ప్రభుత్వం గొంతునొక్కే ప్రయత్నం చేస్తుందని అది సరైన పనికాదు అని వారు అన్నారు. వారి వెంట టీడీపీనాయకులు గంట రాములు, అక్కపాక తిరుపతి తదితరులు ఉన్నారు.

ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉనికి కోల్పోతారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి టౌన్: ప్రజా వ్యతిరేక చర్యలలకు పాల్పడితే ఉనికిని కోల్పోతారని పెద్దపల్లి, మంథని ఎమ్మెల్యేలు దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధు పేర్కొన్నారు. స్థానిక రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుట్రపూరితంగా అడ్డుకునే ప్రయాత్నాన్ని ఖండిస్తూ స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటే చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివద్దే ధ్యేయంగా ముందుకెళ్తూ ప్రజాదరణ పొందడాన్ని కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక పోతుందన్నారు. అలజడిలు సృష్టిస్తూ అడ్డుకుంటే ప్రాజెక్టులు ఆగవని ప్రజల అండదండలతో నిర్మించి తీరుతామన్నారు. అర్థం లేని ఆలోచన విధానాలతో ప్రజల అస్యహించకునేలా ప్రవర్తించవద్దన్నారు. ప్రజాభ్రియ సేకరణలో స్టేజీ ఎక్కి అభిప్రాయం చెప్పే హక్కు అందరికి ఇచ్చామన్నారు. సమయాన్ని వృథా చేయడమే తప్ప వారు చేసిందానికి ఒరిగిందేమి లేదన్నారు. కోర్టులో కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయాత్నాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజల కోసం పాటు పడుతున్నదేవరో గుర్తిస్తారిని వివరించారు. ఉత్తర తెలంగాణను సస్యశ్యాలం చేసే ప్రాజెక్టుకు వంద శాతం ప్రజలు ముక్తకంఠంతో అమోదం తెలిపారన్నారు. అప్పుడు తెలంగాణకు అడ్డు..ఇప్పుడు అభివృద్ధికి అడ్డు తగులుతున్నరని పేర్కొన్నారు. ప్రజా హితం చేసే పనులను అడ్డుకుంటే ప్రజాస్వామ్య వాదులతా ఖండించాలని సూచించారు. కేసీఆర్ డౌన్ డౌన్ అంటే ఎవరు సహకరించరన్నారు. ఎన్నో ఉద్యమాల నుంచి ఏర్పడిన తెలంగాణ అభివృద్ధిలో కూడా అదే పంథాతో ముందుకు సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో రఘువీర్‌సింగ్, మర్కు లక్ష్మణ్, బాలాజీరావు, కొట్టె రవీందర్,మోహన్‌రావు, అర్కుటి రామస్వామి, బండారి రామ్మూర్తి, కిషన్, మాదాసి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ బాబు అరెస్ట్‌ను నిరసిస్తూ కాంగ్రెస్ రాస్తారోకో

యైటింక్లయిన్‌కాలనీ: మాజీ మంత్రి శ్రీధర్‌బాబు అరెస్ట్‌ను నిరసిస్తూ బుధవారం పోతనకాలనీ కోల్‌కారిడార్ రోడ్డుపై రాస్తారోకో చేశారు. సీఎం కేసీఆర్, టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అరగంట సేపు రోడ్డుపై బైఠాయించారు. దీంతో వాహనాలు రెండు వైపులా నిలిచిపోయాయి. చివరకు పోలీసులు కాంగ్రెస్ నాయకుల ను రోడ్డుపై నుండి పక్కకు పంపించి వేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడా రు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సభ సంబంధి త గ్రామాల్లో పెట్టాల్సి ఉన్నా కుట్రతోనే పెద్దపల్లిలో ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. రైతులకు అన్యాయం చేసేలా అధికార పార్టీ తీరు ఉన్నదని, ప్రశ్నించిన కాంగ్రెస్ నా యకులపై దాడి చేయడం అమానుష చర్యని పేర్కొన్నారు. శ్రీధర్‌బాబు సహా అరె స్ట్ చేసిన రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలను వెంటనే వదిలిపెట్టాలని డిమాండ్ చేశా రు. ఈరాస్తారోకోలో పట్టణాధ్యక్షుడు గుండేటి రాజేష్, నాయకులు జక్కుల దామోదర్‌రావు, మారెల్లి రాజిరెడ్డి, రమేష్‌రెడ్డి, ప్రశాంత్, కోలేటి సంతోష్, రమేష్‌యాదవ్‌లు పాల్గొన్నారు.

వెంకట్రావ్‌పల్లెలో శ్రీధర్‌బాబు అరెస్ట్‌కు నిరసనగా సర్పంచ్ చాట్ల సదానందం ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు దుకాణాలను మూసివేయించారు. షాపింగ్‌కాంప్లెక్స్, పంచాయతీ పరిధిలోని దుకాణాలను మూసివేయించా

నాసిరకం విత్తనాలను అంటగట్టిన కంపెనీపై చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్: కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలంలోని రైతులకు నాసిరకం పత్తివిత్తనాలను మాయమాటలు చెప్పి అంటగట్టిన రాశీ కంపెనీపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరేట్ ఏఓ నాగర్జునకు భారతీయ జనతా కిసాన్‌మోర్జా జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కిసాన్‌మోర్జా జిల్లా అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సాగు చేసిన ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గూడెం, గుంపుల, ఇందుర్తి, కిష్టంపేట, మీర్జంపేట, జీలకుంట గ్రామాలలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పంటలను పరిశీలించమన్నారు.పల్లె సదానందం, అక్కపల్లి క్రాంతి కుమార్, పుట్ట రవి, ఎర్రోళ్ల శ్రీకాంత్, మర్రి మహేందర్, మేరుగు రవి, వంశికృష్ణ, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	105.00	108.00
విత్‌స్కిన్	146.00	146.00
స్కిన్‌లెస్	170.00	176.00
బోన్‌లెస్	350.00	360.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

వేడెక్కుతున్న రాజకీయం

● అధికార పార్టీని ఇరుకున పెడుతున్న విపక్షాలు
● రాష్ట్రపతి చెంతకు చేరిన నేరెళ్ల ఘటన
● ఉద్రిక్తమవుతున్న కాళేశ్వరం ప్రజాభిప్రాయ సేకరణ

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

జిల్లాలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి.అధికార టీఆర్ఎస్ పార్టీపై విపక్షాలన్నీ ముప్పేట దాడులు ప్రారంభించాయి. ఒకవైపు నేరెళ్ల ఘటనను జాతీయ స్థాయికి తీసుకవెళ్తూ మానవ హక్కుల ఉల్లంఘన ఉచ్చులో బిగించడానికి ప్రయత్నిస్తూ మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ నేపథ్యంలో భూనిర్వాసితుల సమస్యలను లేవనెత్తుతూ కోర్టుల్లో కేసులు వేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తున్నాయి.

● రాష్ట్రపతి దృష్టికి నేరెళ్ల ఘటన

నేరెళ్ల ఘటనలో ఎస్ఐని సస్పెండ్ చేసి సమస్యను సద్దుమణిగేలా చూద్దామని ప్రభుత్వం అనుకున్నా విపక్షాలు మాత్రం దానిని ఇప్పుడప్పుడే వదిలిపెట్టే సూచనలు కనిపించడం లేదు. ఇసుక మాఫియా ఆగడాలను అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిని లారీల దహనం కేసులో ఇరికించి పోలీసులచే థర్డ్ డిగ్రీ ప్రయోగం చేయించారని దీని వెనకాల టీఆర్ఎస్ నాయకులు, సీఎంవోలో ఉన్న వారు ఉన్నారని విపక్షాలు ఆరోపించాయి. ఇదే ఆరోపణలను గవర్నర్ దృష్టికి కూడా తీసుకవెళ్లాయి. అక్కడితో ఆగకుండా బుధవారం ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్‌కు ఫిర్యాదు చేశారు. సీపీఐ నేతలు డిరాజా, చాడ వెంకట్‌రెడ్డి, అజీజ్ పాషా, జేఏసీ నేతలు కోదండరాం, గోపాల్‌శర్మ, అంబటి శ్రీను,తెలంగాణ విద్యావంతుల వేదిక నేతలు గురిజాల రవీందర్, టీడీపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎల్‌రమణ, పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సంపత్, గూడూరు నారాయణరెడ్డి రాష్ట్రపతిని కలిసి నేరెళ్ల ఘటనను ఆయన దృష్టికి తీసుకపోవడంతోపాటు తెలంగాణలో ప్రజల హక్కులకు భంగం కలుగుతున్నాయని ఫిర్యాదు చేశారు.

● కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేక'రణం'

మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను తమకు అనుకూలంగా మలుచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా, వారికి పరిహారం చెల్లించకుండానే నిర్మాణ పనులు చేపట్టారని, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, ప్రభావిత ప్రాంతంలో కాకుండా ప్రజలకు దూరంగా ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ వాటిని అడ్డుకుంటున్నాయి. కరీంనగర్‌లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేయడంతోపాటు భూనిర్వాసితుల సమస్యలు పరిష్కరించాకే ప్రాజెక్టు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లిలో ఇవే అంశాలపై కాంగ్రెస్ నేతలు ప్రజాభిప్రాయ సేకరణ సభకు వెళ్లిన సమయంలోకాంగ్రెస్, టీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకొనిలాఠీచార్జికి దారితీసింది. దీంతో కాంగ్రెస్ జిల్లావ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు, దిష్టిబొమ్మల దహనాలకు పిలుపునిచ్చింది. బీజేపీ కూడా వివిధ అంశాలపై జిల్లాలో ఉద్యమ కార్యక్రమాలను నిర్వహిస్తూ భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటున్నది.సీపీఐ, సీపీఎం పార్టీలు ఇప్పటికే పలు ఆందోళనలు నిర్వహించాయి.

● పొన్నం దీక్షతో కాంగ్రెస్‌లో హుషారు

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఆ పార్టీకి మంచి మైలేజి ఇవ్వడంతోపాటు ఆ సమస్యను సజీవంగా ఉంచి పోరాట అంశంగా మలుచుకోవడానికి మార్గం వేసింది. విపక్షాలన్నింటి ఆందోళనలతో జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నేపథ్యంలో అధికార టీఆర్ఎస్ పార్టీ విపక్షాల ఆరోపణలను, ఆందోళనలను తిప్పికొట్టడానికి ఏం కార్యక్రమం చేపట్టనున్నదోనని చర్చ జరుగుతున్నది.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్య

సారంగాపూర్ : క్రిమిసంహారక సేవించి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గణేష్‌పల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోతారం గ్రామంలో గల గణేష్‌పల్లిలో గోగుల పెద్దలస్మయ్య(70) అనే వృద్ధునికి కొన్ని సంవత్స రాలుగా కడుపునొప్పి, మోకాళ్ల నొప్పులతో బాధపడుతుండేవాడు. దీంతో మనస్థాపం చెంది లస్మయ్య మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద పంటలకు ఉపయోగించే క్రిమిసంహారక మందు సేవించగా ఇంట్లో వారు గమనించి వెంటనే వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఇతనికి భార్య ఎంకవ్వ, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కొడిమ్యాలలో ఒకరు...


మృతి చెందిన అంజిరెడ్డి

కొడిమ్యాల : మండలంలోని తిప్పయ్యపల్లి గుర్రాల గుట్టల్లో బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపెల్లికి చెందిన కదిరె అంజిరెడ్డి(64) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. కొడిమ్యాల హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య కథనం మేరకు... అంజిరెడ్డి కొన్నేళ్ళుగా అనారోగ్యం గురై వ్యాధి నయం కాకపోవటంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని స్నేహితునికి చెప్పడంతో కుటుంబ సభ్యులు అంజిరెడ్డి కోసం వెతకటం ప్రారంభించారు. వారంతా వెదుకుతుండగా కొడిమ్యాల మండలం తిప్పయ్యపల్లి గుర్రాల గుట్ట వద్ద శవమై కనిపించాడు. సమాచారమందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుని భార్య వినోద పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

ఒంటరితనం భరించలేక ఒకరు...

రాయికల్: ఒంటరితనం భరించలేక మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన అమరగొండ గంగరాజం(48)ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివకృష్ణ బుధవారం తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గంగరాజం భార్య సంవత్స రం క్రితం చనిపోగా ఉన్న ఒక్కగానొక్క కొడుకు బాసర త్రిపుల్‌ఐటీలో చదువుతున్నాడు. గంగరాజంకు రెండు సంవత్సరాల క్రితం విద్యుత్‌షాక్‌తో కుడిచేయి పూర్తిగా తొలగించారు. అవిటిగా మారిన తనకు బాగోగులు చూసేవారు ఎవరూ లేక ఒంటరితనం భరించలేక జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుని తమ్ముడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పేర్కొన్నారు.

విద్యుత్ స్థంభానికి బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

ఓదెల: మండలంలోని గూడెం, గుంపుల శివారులోని డీ-86కెనాల్‌పై ఉన్న విద్యుత్ స్థంభాన్ని ద్విచక్ర వాహనం ఢీకొని బుధవారం కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేటకు చెందిన సుంచు సంపత్, మోత్కూరి రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు తీవ్రగాయాలయ్యాయి.గుంపుల వైపునుంచి కాల్వశ్రీరాంపూర్ వైపు వెలుతుండగా ఈప్రమాదం జరిగింది. ఇందులో సంపత్ తలకు తీవ్రగాయాలు, రమేష్‌కు పాక్షికగాయాలు కాగా పెద్దపల్లి ప్రభుత్వఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

కోల్‌సిటీ: గోదావరిఖని కళ్యాణ్‌నగర్ ఊర్వశి థియేటర్ సమీపంలో బుధవారం రాత్రి మోటార్ సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఎల్కలపల్లికి చెందిన మూర్తి అనే యువకునికి తలకు, ముఖంపై తీవ్ర గాయాలయ్యాయి. అడ్డగుంటపల్లి నుంచి ఊర్వశిథియేటర్ వైపు కట్టెల లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్(ఏపీ 01 ఎల్ 1405) ఎల్కలపల్లి వైపు వెళుతున్న బైక్(టీఎస్ 01 ఈఎఫ్ 6878)ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న మూర్తికి గాయాలు కాగా స్థానికులు 108ద్వారా ఆసుపత్రికి తరలించారు.

జగిత్యాలలో చీటీల వ్యాపారి మోసం

● రూ.కోటితో ఉడాయింపు
● లబోదిబోమంటున్న బాధితులు


చెక్కులు, ప్రామిసరీ నోట్లు చూపిస్తున్న బాధితులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాల పట్టణానికి వ్యాపారి రూ.కోటికి టోకరా వేశాడు. వస్త్ర వ్యాపారం చేసే అతను పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం చేస్తూ పలువురి నుంచి డబ్బులు తీసుకుని రాత్రికి రాత్రే ఉడాయించాడు. బాధితులు బుధవారం పోలీసులను ఆశ్రయిం చారు. జగిత్యాల పట్టణానికి చెందిన జిల్లా రాకేష్ ఎల్‌జీ రాంలాడ్జి సమీపంలో భవాని సెల క్షన్స్ నిర్వహిస్తూ ఉంటాడు. దీనికి తోడు పెద్ద ఎత్తున చీటీల వ్యాపారం నిర్వహిస్తాడు. రూ.50 వేల నుంచి రూ.5 లక్షల మేరకు ప్రైవేట్ చీటీలు నడుపుతుంటాడు. పట్టణంలోని చాలామంది ఆయనకు ఖాతా దారులుగా చేరారు.రెండు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున చీటీల పేరిట డబ్బులు తీసుకోగా, చీటీల కాలం పూర్తయినా రేపు, మాపు అంటూ దాటవేశాడు. దాదాపు రూ.60 లక్షలు చీటీల రూపంలోనే తీసుకోగా, మరో రూ.40 లక్షలు వివిధ వ్యక్తుల వద్ద అప్పుగా తీసుకున్నట్లు తేలింది.దాదాపు రూ.కోటితో రాకేష్ రెండు, మూడు రోజుల క్రితమే పారిపోయాడు. బట్టల షాపు తీయక పోవడంతో అను మానంతో ఇంటికి వెళ్లగా, ఇల్లు ఖాళీ చేసినట్లు తెలియడంతో బాధితులు లబోదిబోమంటున్నాడు. ప్రామిసరీ నోట్లు, చెక్కులు ఇచ్చిన రాకేష్ పారిపోతాడనుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.గత్యంతరం లేక బాధితులు జగిత్యాల టౌన్ పోలీసులకు ఫిర్యాదు స్వీకరించి దర్యాప్తు చేపట్టారు.

హైదరాబాద్ పోలీసుల అదుపులో 'ఖని' యువకుడు

కోల్‌సిటీ: గోదావరిఖని అశోక్‌నగర్‌కు చెందిన అబ్దుల్ పాషా అలియాస్ సోనును రెండు రోజుల క్రితం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నట్టు సమాచారం. కొంతకాలంగా ఒక మహిళను వేధించిన కేసులో నిందితునిగా ఉన్న సోనును పోలీసులు తీసుకెళ్లారు. సోనును అదుపులోకి తీసుకున్న విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

మానకొండూర్‌లో చోరీ

మానకొండూర్ : మానకొండూర్‌లోని ఓఇంట్లో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మానకొండూర్‌కు చెందిన చాంద్‌పాషా అనే వ్యక్తి రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో వేరే గ్రామానికి వెళ్లారు. బుధవారం ఇంటికి వచ్చి చూడగా తలుపు పగులకొట్టి ఉండడంతో ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడమే కాకుండా వెండి పట్టీలు, నగదు అపహరించుకుపోయారని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దొంగతనం జరిగిన తీరును పరిశీలించి బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో ఒకరికి జైలుశిక్ష

సిరిసిల్ల రూరల్ : యువతిని అత్యాచారం చేసిన కేసులో అల్లెపురాజు అనే వ్యక్తికి కరీంనగర్ ప్యామిలీ కోర్టు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ జడ్జి బుధవారం తీర్పునిచ్చారు. ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన అల్లెపురాజు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన యువతిపై 2009లో అత్యాచారం చేశాడు. ఈ కేసుపై 2012లో సిరిసిల్ల సబ్‌కోర్టు జడ్జి విచారించి ఏడు సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధించారు. రాజు ఈ కేసులో జిల్లా కోర్టును ఆశ్రయించాడు. ప్యామిలీకోర్టులో బుధవారం జడ్జి విచారించి 2012లో విధించిన శిక్షనే తిరిగి ఖారారు చేస్తూ తీర్పునిచ్చారు.

'ఖని'లో గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్టు


శివ అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సీఐ గజ్జి కృష్ణ

కోల్‌సిటీ: గోదావరిఖనిలో గంజాయి అమ్ముతున్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన బందం శివను బుధవారం అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ.30వేల విలువచేసే మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ గజ్జి కృష్ణ చెప్పారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల రాజీవ్‌నగర్‌కు చెందిన శివ ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోక పోవడం, డబ్బుల సంపాదించడం కోసం గంజాయి అమ్మడానికి అలవాటు పడ్డాడన్నారు. వ రంగల్‌కు వెళ్లి అక్కడ ఒకవ్యక్తి వద్ద రూ.4వేలకు కిలో గంజాయి తీసుకువచ్చి వాటిని చిన్న చిన్న ప్యాకెట్లను వంద రూపాయల చొప్పున విక్రయించే వాడు. వాటిని మంచిర్యాల, గోదావరిఖనిలో యువకులకు అమ్ముతూ గంగానగర్ వద్ద శివ అనుమానస్పదంగా తిరుగుతుండగా పోలీసులు రమేష్‌బాబు పట్టుకుని బ్యాగ్‌ను తనిఖీ చేశారు. బ్యాగ్‌లో మూ డు కిలోల గంజాయి ఉందని, శివను విచారించగా వరంగల్ నుంచి గంజాయి ఇక్కడ విక్రయిస్తున్నట్టు చెప్పాడని సీఐ తెలిపారు.నిందితుడు శివను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్టు పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐ రమేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ రా ములు గౌడ్, సదానందం, ఏలియా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతి చెందిన నాగరాజు

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాళ్లపెల్లి నాగరాజు (25) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం నాగరాజు వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. డ్యూటీలో భాగంగా తన బైక్‌పై వెళ్తుండగా కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ వద్ద ట్రాక్టర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి మృతి వార్త తెలియడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ రసాభాస

● టీఆర్ఎస్, కాంగ్రెస్ బాహాబాహి ● పోలీసుల లాఠీచార్జి, పలువురికి గాయాలు ● బైఠాయించిన శ్రీధర్‌బాబు, అరెస్టు చేసిన పోలీసులు ● సభా ప్రాంగణం నుంచి వాకౌట్ చేసిన కాంగ్రెస్ శ్రేణులు, పలువురు నిర్వాసితులు

ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి: రాష్ట్రంలో చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల పర్యావరణ ప్రభావంపై పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా మారింది.

● వేదికపై బైఠాయించిన భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు..

పెద్దపల్లి శివారులోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై పర్యావరణ ప్రభావం గురించి జిల్లా కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి కేంద్ర పర్యావరణ మండలి అధికారుల బృందం బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనం తరలి వచ్చారు. మొదట పలువురు అధికార పార్టీకి చెందిన వారు మాట్లాడగా, ఆ తర్వాత ప్రాజెక్టు భూ నిర్వాసితుల సంఘం తరపున ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంథని ప్రాంతంలో ప్రాజెక్టులు జరుగుతున్నాయని, నిర్వాసితులంతా అక్కడే ఉంటే ఇక్కడ ఎందుకు అభిప్రాయ సేకరణ చేపట్టారని ప్రశ్నించారు. మంథనిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలంటూ వేదికపై బైఠాయించి నిరసన తెలిపారు. ఇందులో రైతులు ఎంత మంది ఉన్నారో చేతులెత్తాలని కోరగా కొంత మంది మాత్రమే చేతులెత్తారు.

● పరస్పర నినాదాలు..

అదే సమయంలో మాజీ మంత్రి డి శ్రీధర్ బాబు సభా ప్రాంగణంలోకి అడుగు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఆ వెంటనే టీఆర్ఎస్ కార్యకర్తలు శ్రీధర్‌బాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయడంతో వివాదం ముదిరింది. హాల్లో ఉన్న కుర్చీలు తీసి ఒకరిపైనొకరు విసురుకున్నారు. పరిస్థితి అదుపు తప్పి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు లాఠీ చార్జికి దిగి, ఇరువర్గాలను చెదరగొట్టారు. అలాగే భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్‌ను చితక బాదారు. ఈ క్రమంలో పలువురి గాయాలయ్యాయి. ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యేలు పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ మంత్రి డి శ్రీధర్‌బాబు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. లాఠీ చార్జికి నిరసనగా సభా ప్రాంగణం ఎదుట శ్రీధర్‌బాబు బైఠాయించి ఆందోళనకు దిగడంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పలువురు భూ నిర్వాసితులు సభ నుంచి వాకౌట్ చేసి పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతులను ఎంపీ, ఎమ్మెల్యేలు వారి అనుచరులను ఉసిగొల్పి కొట్టించారన్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు వస్తే ప్రభుత్వం ప్రజల గొంతు నొక్కుతున్నదని, రైతులు తమ గోడును వినిపించేందుకు వస్తే అరెస్టు చేశారన్నారు.



కాంగ్రెస్ నాయకులను లాక్కెళ్తున్న పోలీసులు

● కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందే..

- ప్రజాప్రతినిధులు, ప్రజలు

తెలంగాణ ప్రాంతానికి జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని ప్రజాప్రతినిధులు, పలువురు ప్రజలు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. బుధవారం పెద్దపల్లిలో ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణ ప్రభావంపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఎంపీ బాల్క సుమన్, పెద్దపల్లి, మంథని ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, పుట్ట మదూకర్, ఎమ్మెల్సీ టి భానుప్రసాద రావు, ఐడీసీచైర్మన్ ఈద శంకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ సందవేన సునీతతో పాటు అధికార పార్టీకి చెందిన పలువురు నేతలు మాట్లాడారు. ఇందులో ఇద్దరు మినహా 23 మంది కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి తెలంగాణ భూములను సస్యశ్యామలం చేయాల్సిందేనన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకుని కోటి ఎకరాల మాగాణగా తీర్చిదిద్దేందుకు సీఎం కేసీఆర్ ప్రాజెక్టులకు రీ డిజైన్ చేశారన్నారు. కాళేశ్వరం ప్రా జెక్టు నిర్మాణానికి 95 శాతం మంది ప్రజల మద్దతు ఉంటుందని, ఆ ప్రాజెక్టును నిర్మించాల్సిందేనని అన్నారు. సీపీఐ నేత గుండా మల్లేష్ మాట్లాడుతూ తాము ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదని, అభివృద్ధి కాముకులమే తప్ప నిరోధకులం కామని అన్నారు. ప్రాజెక్టు భూ నిర్వాసితులకు అన్ని రకాల ప్యాకేజీలు అందజేయాలని, చేతి వృత్తుల వారికి ప్యాకేజీ ఇవ్వాలన్నారు. అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి ప్రాజెక్టుల గురించి చర్చించాలని సూచించారు. భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు ఉప్పట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భూ నిర్వాసితులు ఎక్కువగా ఉన్న మంథనిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని, ఇక్కడ చేస్తే ఎవరు వస్తారని ప్రశ్నించారు. తమ అభిప్రాయాలను వెల్లడించేందుకు 82 మంది పేర్లు నమోదు చేసుకోగా, 25 మంది మా త్రమే మాట్లాడారు. సభా ప్రాంగణంలో ఎవరూ లేక పోవడంతో అభిప్రాయ సేకరణను ముగిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జీ కలెక్టర్ ప్రకటించారు.

● ప్రాజెక్టుకు అనుకూలంగా మెజార్టీ ప్రజల అభిప్రాయాలు..

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్ ప్రభాకర్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, పర్యావరణంపై తమ అభిప్రాయాలను వెల్లడించిన 25 మందిలో 23 మంది ప్రాజెక్టు నిర్మించాల్సిందేనని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎస్. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఒక్కరు మాత్రం ప్రాజెక్టు నిర్మాణం మంథనిలో జరిగితే ఇక్కడ ఎందుకు సభ నిర్వహించారని ప్రశ్నించారని, ఈ ప్రాజెక్టులో జిల్లాలో 5 మండలాల్లోని 9 ప్రాంతాలకు చెందిన వారి భూములు పోతున్నాయని, ఇక్కడైతే అందరికి అనువుగా ఉంటుందని కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మరొకరు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలనగా, అది పర్యావరణానికి సంబంధం లేనిదిగా పరిగణిస్తున్నామని తెలిపారు. నివేదిక తయారు చేసి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖలకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో పర్యా వరణ పరిరక్షణ శిక్షణ, పరిశోధక సంస్థ కో ఆర్డినేటర్ రామకృష్ణ, కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ నల్లా వెంకటేశ్వ ర్లు, పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు పడాల అశోక్ కుమా ర్, బైరం పద్మయ్య, నీటి పారుదల శాఖాధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

ప్రాజెక్ట్‌లపై కాంగ్రెస్ అభాండాలు

● కేసులు వేసిన నీచ చరిత్ర కాంగ్రెస్‌దే ● పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బాల్క సుమన్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: ప్రాజెక్ట్‌ల నిర్మాణం పూర్తయితే తెలంగాణలో పుట్టగతులు ఉండవనే భయంతోనే కాంగ్రెస్, టీఆర్ఎస్‌పై లేనిపోని అభాండాలు మోపుతోందని పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ విమర్శించారు. జగిత్యాలలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేలాది టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని ప్రాజెక్ట్‌లు నిర్మించి రైతులకు సాగునీరు అందించడానికి సీఎం కేసీఆర్ ప్రయత్నిస్తుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నారన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ, గుండ పోచమ్మ, మల్లన్నసాగర్, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్ట్‌లతో 18.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు, నిజాంసాగర్, సిం గూరు, కృష్ణా, జూరాల, శ్రీశైలం, నాగార్జు నసాగర్ ప్రాజెక్ట్‌లతో 36 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందే అవకాశముందని తెలిపారు. అలాంటి ప్రాజెక్ట్‌లను అడ్డుకునేందుకు కాంగ్రెస్ ఇప్పటివరకు 196 కేసులు వేసిందని ఆరోపించారు. పెద్దపల్లిలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పర్యావరణ అనుమతుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుంటే కాంగ్రెస్ వ్యవహరించిన తీరు చూస్తుంటే ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకమని అర్థమవుతోందన్నారు.

యాదాద్రి, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి టీఆర్ఎస్ బల ప్రదర్శన వేదికగా మారిందనడం దారుణమన్నారు. ప్రజాభిప్రాయాలు తీసుకొని పక్కా ప్రణాళికతో జిల్లా కలెక్టర్‌లు వ్యవహరిస్తున్నారని వివరించారు. బలవంతంగా ఒప్పంద పత్రాలు తీసుకుంటున్నారని, నష్ట పరిహారం తగ్గించాలని, భూసేకరణ బలవంతంగా చేస్తున్నారంటూ జీవన్‌రెడ్డి అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లకు అంచనాలు పెంచడం తమ సంస్కృతి కాదని, వైఎస్ హయాంలో జల యజ్ఞాన్ని ధన యజ్ఞంగా మార్చితే కాగ్ అక్షింతలు వేసిందని ఎద్దేవా చేశారు.

ఇలాగే ప్రవర్తిస్తే కాంగ్రెస్‌కు భవిష్యత్తులో పుట్టగతులుండవ న్నారు. ప్రాజెక్ట్‌లకు అడ్డుపడితే రైతులే కర్రు కాల్చి వాత పెడుతారని హెచ్చరించారు. సీఎం ముందు చూపుతో ప్రాజెక్ట్‌లు, రిజర్వాయర్‌లు, పంపుహౌజ్‌ల నిర్మాణాలు చేపడుతూ చివరి ఆయకట్టుకు నీరందించడానికి కృషి చేస్తున్నార ని తెలిపారు. సమావేశంలో టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సంజయ్ కుమార్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, విండో చైర్మన్ బాదినేని రాజేందర్, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు గట్టు సతీష్, గోస్కుల జలంధర్, దావ సురేష్, గంగారెడ్డి, ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు భాగస్వామి సహకారం లభిస్తుంది. కృషి రంగంలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సంకల్పం నెరవేరుతుంది. ప్రియతములతో విందు వినోదాల్లో పాల్గొంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. క్యాటరింగ్, వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి: (మే21-జూన్21): ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల రాకతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ప్రోత్సాహకరం. సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రవాణా, ఏజెన్సీలు, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో కొత్త ప్రయోగాలకు తగిన సమయం. సంకల్పం నెరవేరుతుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారికి ఉల్లాసంగా ఉంటుంది. ఒక సమాచారం ఆహ్లాదం కలిగిస్తుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ, ఫొటోగ్రఫీ, ఎగుమతుల రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉత్సాహం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన పనులు పూర్తవుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరం సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వేడుకలు, సమావేశాల్లో ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రులతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పూర్వమిత్రులను కలుసుకుంటారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం లభిస్తుంది. భాగస్వామి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

'నాణ్యతతో కూడిన బొగ్గును సకాలంలో అందించాలి'

శ్రీరాంపూర్: నాణ్యతతో కూడిన బొగ్గును సకాలంలో వినియోగదారులకు అందించాలని క్వాలిటీ జీఎం నాగభూషన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్‌లోని సింగరేణి అతిథి గృహంలో శ్రీరాంపూర్ ఏరియా అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో పోటీ ఎక్కువగా ఉన్నందున వినియోగదారులకు అందించే బొగ్గును నాణ్యతగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జీఎం సత్యనారాయణ, డీవైజీఎం క్వాలిటీ శ్రీనివాసరెడ్డి, పీఓ కవీంద్ర, ఐకే ఓసీపీ అధికారి రాజేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఢిల్లీలో పదో జేబీసీసీఐ సమావేశం

● 21 శాతం వేతన పెంపుతో ఎంఓయూ చేసుకునే అవకాశం

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల): గురువారం ఢిల్లీలో జేబీసీసీఐ పదో సమావేశం జరగనుంది. దేశంలోని బొగ్గు గని కార్మికుల పదో జేబీసీసీఐ (వేతన కమిటీ) సమావేశం రాంచీలో మూడు రోజులు జరిగింది. ఈ సమావేశంలో 2016 జూలై 1 వరకు ఉన్న బేసిక్‌పై 21 శాతం వీడీఏ, ఎఫ్‌డీఏ, అటెండెన్స్ బోనస్ సహా కలుపుకొని వేతన పెంపుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఎంఓయూ మాత్రం చేసుకోలేదు. తొమ్మిదో వేతన ఒప్పందం సందర్భంగా 4 శాతం కోల్‌ఫీల్డ్ అలవెన్సును ఇచ్చారు. దానిని కొనసాగించడానికి చర్చల్లో అంగీకరించి ఎంఓయూ చేసుకునే సమయానికి వ్యతిరేకించారు. దీంతో కార్మిక సంఘాల నాయకులు ఎంఓయూ చేసుకోలేదు. సమావేశాన్ని గురువారానికి వాయిదా వేశారు. ఢిల్లీ వేదికగా తిరిగి జేబీసీసీఐ పదో సమావేశం జరగనుంది. అలవెన్సులపై ఒక అవగాహనకు రాకుంటే సమ్మెకు వెళ్లాలని కూడా సంఘాలు సిద్ధమైనట్లు కార్మిక నాయకులు పేర్కొంటున్నారు. తొమ్మిదో వేతన ఒప్పందాల సందర్భంలోనూ ఎన్నడూ ఈ విధంగా ప్రభుత్వ వైఖరి లేదని సీనియర్ నాయకులు, కార్మికులు పేర్కొంటున్నారు. దాదాపు ఎంఓయూ అయిపోయిందని పత్రికలకు, మీడియాకు చెప్పేసిన నాయకులు ఆ తరువాత యాజమాన్యం వైఖరితో ఖంగుతిన్నారంటే అతిశయోక్తి కాదు. దశాబ్దాలుగా లాభాలలో ఉన్న బొగ్గు సంస్థల్లో యాజమాన్యం, ప్రభుత్వం వేతనాలు పెంచడానికి చేస్తున్న తాత్సారం అందుకు చేస్తున్న కసరత్తు ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. సింగరేణి కార్మికులైతే కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర నిరసన భావంతో ఉన్నారు. సింగరేణి నుంచి వేల కోట్ల రూపాయలు ప్రతీ సంవత్సరం డివిడెంట్ పన్నుల రూపంలో తీసుకుంటూనే అటు కోల్ ఇండియా నుంచి కూడా పదివేల కోట్లకు తగ్గకుండా ప్రతీసారి వసూలు చేస్తున్నారని, దానిని నిర్వీర్యం చేసే విధంగా పెట్టుబడుల ఉపసంహరణ వైపు మొగ్గడంపై కూడా వ్యతిరేకత చోటు చేసుకుంటున్నది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి నుంచి రూ. 2,888 కోట్లు కేంద్రం రూ. 3,168 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం డివిడెంట్ల కింద వివిధ పన్నులు, రాయల్టీల కింద తీసుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ కార్మికులకు ఇచ్చే విషయం వచ్చేసరికి ఈ విధంగా వ్యవహరించడం సరికాదని, దానికోసం ఎన్నడూ లేని విధంగా ప్యాకేజీలు ఇవ్వడమేమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. అటు కోల్ ఇండియా నుంచి కూడా రూ. 12 వేల పైచిలుకు కోట్లు పన్నుల కింద కేంద్రం వసూలు చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో వేతనాలు, అలవెన్సులు పెంచడం కోసం ఎందుకు జాప్యమంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

వేతన పెరుగుదలకు అంగీకరించకుంటే సమ్మె

● హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రియాజ్‌అహ్మద్

శ్రీరాంపూర్: బొగ్గు గని కార్మికుల పదో వేతన ఒప్పందంలో కనీసం 25శాతం వేతన పెరుగుదలకు యాజమాన్యాలు, ప్రభుత్వం అంగీకరించకపోతే జాతీయ సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త బొగ్గు గనుల సమ్మె తప్పదని హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వేజ్‌బోర్డు సభ్యుడు రియాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురువారం ఢిల్లీలో పదో వేతన ఒప్పందానికై జేబీసీసీఐ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు యాజమాన్యం, ప్రభుత్వం 21శాతం వేతన పెరుగుదల, 4శాతం కోల్ ఫీల్డ్ అలవెన్సు పై ఖరారు చేయలేదన్నారు. భూగర్భ అలవెన్సులు, స్పెషల్ అలవెన్సులు, అటెండెన్స్ బోనస్ ఎగ్గొట్టడానికి ప్రయత్నిస్తూ యాజమాన్యాలు మొండికేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్, కార్యదర్శి సమ్మయ్య పతిగౌడ్, సారయ్య, ముస్కె మల్లేష్, శ్రీనివాస్, అశోక్‌కుమార్, నూనె శ్రీనివాస్, నర్సింగరావు, బానయ్య, తన్వీర్, బాబురావు, పోశం, నర్సయ్య పాల్గొన్నారు.

'గుర్తింపు సంఘాన్ని నిలదీయాలి'

గోదావరిఖని: సింగరేణి గుర్తింపు కార్మిక సంఘాలుగా సమస్యలు పరిష్కరించకుండా మళ్లీ ప్రచారానికి వచ్చే సంఘాలను నిలదీయాలని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ అబ్బన్న, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం(టీఎస్‌యూఎస్) అధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో జాతీయ కార్మిక సంఘాలు, ఇప్పుడు టీబీజీకేఎస్ వారసత్వ ఉద్యోగాలు, డిస్మిస్ట్ కార్మికులకు ఉద్యోగాలు ఇప్పించకుండా కార్మికులను మోసం చేశాయని విమర్శించారు. కార్మికుల కోసం, కార్మిక ల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరించే సంఘాలను ఎన్నుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఈ నెల 26న సింగరేణి రిజిష్టర్డ్ సంఘాలన్నీ సమావేశమై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐజీకేఎస్ అధ్యక్షుడు ఎంఏ గౌస్, ఎస్ఐజీకేఎస్ కార్యదర్శి సదానందం, ఎస్‌జీఎల్‌బీకేఎస్ కార్యదర్శి రాములు, ఐఎఫ్‌టీయూ నాయకుడు రాజేషం పాల్గొన్నారు.

కార్మికులకు 50 శాతం పెన్షన్ చెల్లించాలి

బెల్లంపల్లి టౌన్: కార్మికులకు 50 శాతం పెన్షన్ చెల్లించాలని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా కార్యదర్శి నర్సయ్య తెలిపారు. బుధవారం పట్టణంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జరిగిన పదో వేతన ఒప్పంద సమావేశంలో కోల్ ఇండియా యాజమాన్యంతో జాతీయ కార్మిక సంఘాలు కుమ్మక్కయ్యాయని తెలిపారు. ప్రతి కార్మికుడికి పది నెలలకు పెన్షను సంబంధించి డబ్బులు తెచ్చి ఇచ్చే వారని, దానిని 30 నెలలకు పెంచడంతో పెన్షన్‌లో 7 శాతం వరకు కోత విధించేందుకు జాతీయ కార్మిక సంఘాలు ఒప్పందం చేసుకోవడం అన్యాయమన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు రాజలింగు, కుమారస్వామి, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, బాస్కర చారి పాల్గొన్నారు.

'కార్మికులు, యూనియన్ ప్రతినిధులతో సత్సంబంధాలు పెంచుకోవాలి'

శ్రీరాంపూర్: సింగరేణి పర్సనల్ విభాగంలో పని చేసే అధికారులు కార్మికులు, యూనియన్ల ప్రతినిధులతో సత్సంబంధాలు పెంచుకోవాలని కార్పొరేట్ జీఎం పర్సనల్, వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ ముజాహిద్ పేర్కొన్నారు. బుధవారం ఆయన శ్రీరాంపూర్‌లోని సింగరేణి అతిథి గృహంలో పర్సనల్ విభాగం అధికారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అన్ని గనులు, డిపార్టుమెంట్లు, జీఎం కార్యాలయంలో పని చేసే పర్సనల్ అధికారులు కార్మికుల సంక్షేమంపై శ్రద్ధ వహించాలన్నారు. యూనియన్ ప్రతినిధులతో పారిశ్రామిక సంబంధాలు ఏర్పర్చుకుని కార్మికుల సంక్షేమానికి పాటు పడాలన్నారు. సమావేశంలో డీజీఎం దీక్షితులు, పీఎం రమేష్, డీవైజీఎం పర్సనల్ కిరణ్, తుకారాం, అనిల్‌కుమార్, రాజేశ్వరరావు పాల్గొన్నారు.

వేజ్‌బోర్డు ఒప్పందం కోసం సీఐటీయూ ఆందోళన



రామకృష్ణాపూర్‌లో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఆంధ్రజ్యోతి,మంచిర్యాల: కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌లో మార్పులు, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమస్య పరిష్కారం చేయకుండా గుర్తింపు ఎన్నికలకు వెళ్లడానికి నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా బొగ్గు గనుల్లో బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సింగరేణిలోని 6 జిల్లాలోని 11 ఏరియాలలో ధర్నాలు, అనంతరం హెడ్ ఆఫీ డిపార్ట్‌మెంట్‌కు వినతిపత్రాలు అందించామని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ వెంకటస్వామి, సంజీవ్, రాయలింగు, ఐలయ్య, శ్రీనివాస్, జైనాలాబోదిన్ పేర్కొన్నారు.

శ్రీరాంపూర్: సింగరేణిలో కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్పు కుండా, డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ ఇవ్వకుండా గుర్తింపు ఎన్నికలు ప్రకటించడాన్ని నిరసిస్తూ బుధవారం శ్రీరాంపూర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆర్కే-6, ఆర్కే-7, ఆర్కెన్యూటెక్ గనుల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి గనుల మేనేజర్లకు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు నర్సింహారావు, ఏరియా ఉపాధ్యక్షుడు భూపతిరావు, డివిజన్ నాయకులు శంకర్, రాజయ్య, జగన్ మోహన్, గట్టయ్య పాల్గొన్నారు.

కాసిపేట: బొగ్గు పరిశ్రమల్లో కోడ్ ఆఫ్ డిసిప్లేన్ మార్పు కుండా వారసత్వ ఉద్యోగాలు ఇవ్వకుండానే గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించడాన్ని సీఐటీయూసీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా బుధవారం సీఐటీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంకె రవి ఆధ్వర్యంలో కాసిపేట గని మేనేజర్ సైదులుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 పరిధిలోని గనులు, డిపార్ట్‌మెంట్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయా గనులు, విభాగాల అధికారులకు బుధవారం సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వినతి పత్రాలను అందజేశారు. డివిజన్ కార్యదర్శి ఉల్లి మొగిలి మాట్లాడారు. సమస్యలు పరిష్కారాని నోచుకోక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే యాజమాన్యం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రాజేషం, వెంకన్న, ఎస్ వెంకటేశ్వర్లు, లక్ష్మీరాజం పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

స్వచ్ఛ్ పక్వాడపై అవగాహన

భూపాలపల్లిటౌన్: స్వచ్ఛ్‌పక్వాడపై సింగరేణి అధికారులు బుధవారం భూపాలపల్లిలోని పలు కాలనీల్లో తిరిగి అవగాహన కల్పించారు. 28, 29తేదీలలో స్వచ్ఛ్‌భారత్, పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ముందస్తుగా ఆయా కాలనీల మహిళలకు అవగాహన కార్యక్రమం చేపట్టింది. బుధవారం పట్టణంలోని సుభాష్‌కాలనీలో, మిలీనియం క్వార్టర్‌లోని సూపర్‌బజార్ పార్కులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్, అధికార ప్రతినిధి డాక్టర్ రాజేంద్రకుమార్ అవగాహన కల్పించారు. గృహిణులు తమతమ వంటగదులు, క్వార్టర్ల చుట్టుపక్కల చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీవో తిరుపతి, సంక్షేమ అధికారి మదార్‌సాహెబ్, సేవా కార్యదర్శి పుష్పలత, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వాస్తవ లాభాలను ప్రకటించాలని ఏఐటీయూసీ డిమాండ్

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య, కేంద్ర ఉపాధ్యక్షుడు వేల్పుల నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యాజమాన్యం వాస్తవ లాభాలను గోప్యంగా ఉంచడం సరైన విధానం కాదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ. 395 కోట్ల లాభాలు వచ్చాయని యాజమాన్యం ప్రకటించిన ప్పటికీ గత ఏడాదితో పోలిస్తే ఉత్పత్తి లక్ష్యాలు ఈ ఏడాది అధికంగా వస్తే లాభాలు మాత్రం తక్కువ చేసి చూపెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు ప్రభుదాస్, జాకబ్, కనకయ్య, రంగు శ్రీను, రామస్వామి, మల్లేష్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్: సింగరేణి యాజమాన్యం సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి 30శాతం వెంటనే కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం అన్ని గనులు, డిపార్టుమెంట్లపై ధర్నా చేసి అధికారులకు మెమోరాండాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సార్పీ-3గని, ఆర్కే-6గని వద్ద ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ



ఆర్కే-6 గని వద్ద వినతిపత్రం సమర్పిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

2016-17 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలన్నారు. కార్యక్రమాల్లో కార్యదర్శులు కిషన్‌రావు, బాజీసైదా, పిట్ కార్యదర్శి వీరమల్లు, మేక శ్రీనివాస్, మురళీచౌదరి, నాగభూషణం, ప్రశాంత్, శ్రీనివాస్, భూమయ్య, కొమురయ్య, మల్లేష్, లక్ష్మీనారాయణ, వెంకటి, పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: వాస్తవ లాభాలను ప్రకటించి 30శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని ఆర్జీ-2 లోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లపై ఏఐటీయూసీ శ్రేణులు బుధవారం నిరసనకు దిగాయి. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్, అన్నారావు, రాజారత్నం, శ్యాంసన్, వెంకట్రావ్, సత్యనారాయణ, ప్రభాకర్, జగ్గారావు, నసీమొద్దీన్‌ఖాన్, సంపత్, రాజాసాగర్, తిరుపతి, సాంబశివరావు పాల్గొన్నారు.

మందమర్రి/రామకృష్ణాపూర్: లాభాలవాటా 30 శాతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మందమర్రి ఏరియాలోని అన్నిగనుల, డిపార్ట్‌మెంట్ల వద్ద ఏఐటీయూసీ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్రసత్యనారాయణ, సహాయ కార్యదర్శి బి.సుదర్శన్, సోమిశెట్టి రాజేశం, అంకతి సాయిలు, దేవసాని సాంబయ్య, రాందాసు, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మణ్ సెంట్రల్ కార్యదర్శి బానుదాసు, నాయకులు ఇప్పకాయల లింగయ్య, సాంబయ్య, గాజుల రాయమల్లు, జనార్ధన్, మొండి, అక్కల శంకర్‌పాల్గొన్నారు.

జైపూర్: లాభాలను గని కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఏఐటీయూసీ ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి వేణుమాధవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఇందారం 1ఏ గని మేనేజర్ ఓదెలుకు ఏఐటీయూసీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆఖరి మజిలీకి ఆధునిక హంగులు

- హుజూరాబాద్‌లో రూ. కోటి 80లక్షలతో హిందూ శ్మశాన వాటిక సిద్ధం
- రెండెకరాల స్థలంలో నిర్మాణం
- 30న మంత్రి ఈటల చేతుల మీదుగా ప్రారంభం



హుజూరాబాద్: హుజూరాబాద్‌లో ఎవరైనా చనిపోతే చిలుక వాగు సమీపంలో దహన సంస్కారాలు చేసేవారు. ఇల్లు లేని వారు చనిపోతే వారి బాధలు వర్ణనాతీతం. ఇంటి యజమానులు ఒప్పుకోకపోవడంతో రోడ్డుపైనే మృతదేహాన్ని పెట్టి దహన సంస్కారాలు చేసేవారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ హిందూ శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని కోటి 80 లక్షల రూపాయల నిధులు విడుదల చేశారు.

పూజా కార్యక్రమాల కోసం ప్రత్యేక గదులు

దహన సంస్కారాలు చేసిన అనంతరం కర్మ కార్యక్రమాలు చేసేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేశారు. కర్మ పూజలకు ప్రత్యేకంగా మండపం ఏర్పాటు చేశారు. ఈ మండపంలో ఒకే సారి నలుగురు కర్మ కార్యక్రమాలు చేసుకునేందుకు మండపాలు ఏర్పాటు చేశారు.

● అన్ని సౌకర్యాలు

హుజూరాబాద్‌లో నిర్మిస్తున్న శ్మశాన వాటికలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. హుజూరాబాద్ శివారులోని చిలుక వాగు సమీపంలో రెండెకరాల స్థలంలో శ్మశాన వాటికను నిర్మించారు. ఒకేసారి నాలుగు మృతదేహాలను దహనం చేసుకునేందుకు గద్దెల ఏర్పాటు, స్నానాలకు 16 బాత్‌రూంలు ఏర్పాటు చేశారు. చితా భస్మాన్ని భద్ర పరుచుకునేందుకు లాకర్ సౌకర్యం, అనాథ శవాల కోసం ప్రత్యేక హాల్ నిర్మాణం, దినకర్మ కోసం వెయ్యి మంది భోజనం వండేందుకు వంటశాల, డైనింగ్ హాల్ ఏర్పాటు, శ్మశాన వాటిక ముందు హరిచంద్ర, ధ్యాన శివుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రజలు కూర్చునేందుకు కుర్చీలు, గార్డెన్ ఉంది. శ్మశాన వాటిక చుట్టూ పూలమొక్కలను ఏర్పాటు చేశారు.

● ఇల్లు లేని వారి కోసం...

ఇల్లు లేని వారు చనిపోతే వారి కార్యక్రమాలు పూర్తయ్యేంత వరకు ఉండేందుకు ప్రత్యేక గదులను నిర్మించారు. పట్టణ జనాభా సుమారు 60వేలకు పైగా జనాభా ఉంది. ప్రతి రోజు ఒకరుఇద్దరు చనిపోతూ ఉంటారు. అద్దె ఇంట్లో ఉండేవారు తమ కార్యక్రమాలు చేసుకునేందుకు హిందూ శ్మశాన వాటికలోనే ఏర్పాట్లు చేశారు. మృతదేహాలను తరలించేందుకు రెండు వాహనాలు ఏర్పాటు చేశారు.



శ్మశాన వాటిక ముఖద్వారం



శ్మశాన వాటికలో ఏర్పాటు చేసిన గార్డెన్



నాటిన మొక్కలు

జిల్లాకే ఆదర్శం హుజూరాబాద్ శ్మశాన వాటిక...

వడ్లూరి విజయ్‌కుమార్, నగర పంచాయతీ చైర్మన్, హుజూరాబాద్

హుజూరాబాద్‌లో హిందూ శ్మశాన వాటిక ఏర్పాటు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ ఆదేశాల మేరకు తాను స్వయంగా దగ్గరుండి శ్మశాన వాటికను నిర్మించాం. అన్ని హంగులతో ఈ శ్మశాన వాటికను నిర్మించి ఆహ్లాదాన్ని పంచేందుకు వివిధ రకాల పూల మొక్కలు, చెట్లను నాటాం. ఇల్లు లేని వారికి ఈ శ్మశాన వాటిక ఎంతో ఉపయోగపడుతుంది. శ్మశాన వాటిక ఎదుట ధ్యాన శివుడి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శ్మశాన వాటికను మంత్రి ఈటల రాజేందర్, స్పీకర్ మధుసూధనచారి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. శ్మశాన వాటిక నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఈటల రాజేందర్‌కు కృతజ్ఞతలు.



నీరు తక్కువ సాగు ఎక్కువ

- 'తడపడం.. ఆరబెట్టడం'తో వరిలో అధిక దిగుబడులు
- వరిలో ఆధునిక యాజమాన్య పద్ధతి



ఇల్లంతకుంట: వరిపంటకు నీటి వినియోగం ఎక్కువ. వర్షాభావం వల్ల బావుల్లో భూగర్భజలాలు తగ్గిపోయినప్పుడు ఉత్పత్తిలో వ్యత్యాసం కనబడుతోంది. ఆధునిక వ్యవసాయ పద్ధతి అయిన 'తడపడం.. ఆరబెట్టడం' ద్వారా తక్కువ నీటితో సాగు విస్తీర్ణాన్ని పెంచవచ్చునని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 4వేల 250హెక్టార్ల విస్తీర్ణంలో వరిపంటను సాగుచేశారు. 'తడపడం ఆరబెట్టడం' పద్ధతిని వినియోగించినట్లయితే పంటలు ఎండిపోకుండా కాపాడవచ్చును.

సాధారణంగా నాటువేసిన దశ నుంచి చివరిపొట్ట దశ వరకు రెండు సెం.మీ నీరు మాత్రమే పొలంలో నిల్వ ఉంచాలి. కానీ చాలా మంది రైతులు 5సెం.మీ నీటి వరకు పంట పండే పొలంలో నీటిని నిల్వ ఉంచుతారు. దీని వల్ల నీరు వృథాకావడమే కాకుండా చీడపీడల బారిన పడే అవకాశం ఉంటుంది. ఈ సమస్యలను అధిగమించడానికి అంతర్జాతీయ పరిశోధన సంస్థ వారు సాగునీటి యాజమాన్యంలో 'తడపడం ఆరబెట్టడం' అనే విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ పద్ధతిలో వరి పొలంలో నీరు ఉపరితలం నుంచి 5సెం.మీ లోతుకు పడిపోయిన తర్వాత నీటిని పెట్టడం, దాంతోపాటు ఒక ఎకరానికి 2సెం.మీ వరకు మాత్రమే నారుకు నీరు ఉండేలా నీరు పెట్టడానికి ఎంత సమయం పడుతుంది..? ఎన్ని లీటర్ల అవసరం అవుతుందో లెక్కిస్తారు.

'తడపడం.. ఆరబెట్టడం' అంటే..

ఈ విధానంలో వరిపొలంలోని నీటిమట్టాన్ని కొలుస్తారు. 30సెం.మీ కేసింగ్ పైప్‌నకు ఐదు సెం.మీ ఒక రంధ్రాన్ని చేసి ఆ రంధ్రాలు ఉన్నంత వరకు పైపును భూమిలో పాతిపెడతారు. వరిపొలంలో నీరు తగ్గినప్పుడు కేసింగ్ పైప్‌లో నీటిమట్టం తగ్గినట్టు కనిపిస్తుంది. ఈ పద్ధతిలో ఎన్నిరోజులకు నీరు పెడుతున్నాం, ఎంత సమయంలో త డుస్తుందో తెలుస్తుంది. ఈ విధానాన్నే 'తడపడం ఆర బెట్టడం' అంటారు. దీని ద్వారా నీటి వినియో గం సమర్థవంతంగా జరగడ మే కాకుండా భూగర్భజలా లు పడిపోకుండా కాపాడుకోవచ్చు.



అధిక నీటితో చీడపీడలు వస్తాయి..

ఉమాపతి, వ్యవసాయాధికారి ఇల్లంతకుంట

వరిపొలంలో అధిక నీటిని ఉంచడం వల్ల చీడపీడలు ఆశిస్తాయి. భూమిని చదునుగా చేసి తర్వాత 'తడపడం ఆరబెట్టడం' చేయాలి. దీని వల్ల తక్కువ నీటితో సాగువిస్తీర్ణం పెరగడమే కాకుండా దిగుబడి ఎక్కువగా వచ్చి రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చును.




పార్వతీ పుత్ర.. పర్యావరణ మిత్ర

- కాలుష్య నిరోధానికి సింగరేణి సహకారం
- మట్టి విగ్రహాల తయారీ... ఉచితంగా పంపిణీ

యైటింక్లయిన్‌కాలనీ : బొగ్గును వెలికితీస్తూ జాతికి వెలుగులను ప్రసాదిస్తున్న సింగరేణి పర్యావరణ పరిరక్షణలోనూ ముందు నిలుస్తోంది. మొక్కలు పెంచడం, ఇంధన వాడకం తగ్గించడం అంశాలపై ఉద్యోగుల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న సింగరేణి సంస్థ వినాయక చవితికి మట్టివినాయక ప్రతిమలే నెలకొల్పేలా విశేష కృషి చేస్తోంది. రామగుండం ఏరియా-2 యాజమాన్యం ఏనిమిదేళ్లుగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో వచ్చే అనర్థాలను తెలియజెపుతూ, మట్టి విగ్రహాలపై చైతన్యం పెరిగేలా ర్యాలీలు, కార్మికవాడల్లో విస్తృతప్రచారం చేపడుతోంది. 2011లోహైదరాబాద్ నుంచి మట్టి వినాయక ప్రతిమలను తెప్పించి స్థానిక మండపాల నిర్వాహలు కొనుగోలు చేసేలా ప్రోత్సహించారు. 2012 నుంచి స్థానికంగానే విగ్రహాలను తయారుచేసేందుకు ప్రతి ఏటా బెంగాల్‌కు చెందిన విగ్రహ తయారీ దారుల ను పిలిపించి, వారికి స్థానికంగా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తోంది. మరోవైపు ప్రజలను భాగస్వాములను చేసే కార్యక్రమాలు నిర్వహించిన కాలనీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కేవలం మట్టి విగ్రహాలను మాత్రమే ప్రతిష్టిస్తున్నారు. ఇళ్లలోసైతం ప్రతిష్టించుకోవడానికి వీలుగా చిన్న మట్టి విగ్రహాలను తయారు చే యించి సింగరేణి సేవా సమితి ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇక్కడ తయారవుతున్న విగ్రహాలకు చాలా డిమాండ్ ఉంది. వేములవాడ, కోరుట్ల వంటి ప్రాంతాల నుంచి మండలపాల నిర్వాహకులు విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. రెండు నెలలుగా కోల్‌కత్తానుంచి వచ్చిన ఐదుగురు కళాకారులు 100 పెద్ద సైజు ప్రతిమలు, 1000 వరకు చిన్న ప్రతిమలను రూపొందించారు.

మట్టి, సహజసిద్ధమైన రంగులతోనే తయారుచేస్తాం

సుజయ్‌పాల్, విగ్రహాల తయారీదారుడు



వినాయక విగ్రహాను కేవలం మట్టి, గడ్డి, ఉనుక, కర్రలతో, సహజసిద్ధమైన వాటర్‌ప్రూఫ్ రంగులతో మాత్రమే తయారు చే స్తాం. వీటిని నీటిలో నిమ్జనం చేసినపుడు సులువుగా కలిసిపోతాయ. ఇప్పటి వరకు 110 పెద్ద విగ్రహాలను, తయారు చేశాం. రంగులు వేయడమే మిగిలింది. మరో 1000 వరకు చిన్న విగ్రహాలను తయారుచేయాల్సి ఉంది. ప్లాస్టర్‌ఆఫ్‌పారిస్ విగ్రహాల కంటే ఏ మాత్రం తీసిపోని రీతిలో మట్టివిగ్రహాలను తీర్చిదిద్దాం. ఫినిషింగ్ మట్టిని బెంగాల్ నుంచి తీసుకువచ్చాం.

మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా అవగాహన కల్పించాం


రాజారెడ్డి, ఆర్జీ-2 పర్యావరణ అధికారి



స్థానికంగా ఎక్కువగా కార్మికులే ఉండడంతో మండపాల నిర్వాహకులకు కేవలం మట్టి విగ్రహాలు ప్రతిష్టించేలా ప్రతి ఏడాది విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం. మొదట్లో హైద్రాబాద్ నుంచి విగ్రహాలను తీసుకువచ్చాం. స్పందన రావడంతో స్థానికంగానే బెంగాల్ కళాకారులను రప్పించి విగ్రహాలను తయారు చేయిస్తున్నాం. మేం చేసిన ప్రయత్నానికి తోడు ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెరగడంతో మట్టి విగ్రహాలకు అనూహ్య స్పందన వస్తోంది. పెద్దపల్లి, మంచిర్యాల వంటి ప్రాంతాలనుంచి మట్టివిగ్రహాలు కావాలని మమ్మల్ని సంప్రదిస్తున్నారు.

పర్యావరణ హితమే మన సంస్కృతి

జగన్నాథాచార్యులు, అర్చకులు



పర్యావరణహితం భారతీయ సంస్కృతిలో భాగం. మన పండుగలు, ఉత్సవాల పరమార్థం సమాజహితాన్ని కాంక్షించేవి. కానీ వాటి పరమార్థాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలి. మన ఉత్సవాలు ప్రకృతికి మేలే చేసేలా ఉండాలి. చెట్టు, పుట్ట, జీవరాశులని పూజించడం మన భారతీయ జీవన విధానం. ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను పూజించడం శ్రేయస్కరం. ప్రభుత్వాలు కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది.

ఏటా ఎదురు చూపులే..!

- మరమ్మతులకు నోచుకోని కాలువలు
- చివరి భూములకు అందని నీరు
- ఎస్సారెస్పీ కాలువల మరమ్మతుల కోసం రూ.890 కోట్లు మంజూరు

ఆంధ్రజ్యోతి. జగిత్యాల: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కాలువలు రూపం కోల్పోయాయి. అనేక మలుపులు, కొండలు, గుట్టల మధ్య నుంచి వెళ్తున్న కాలువలు పగుళ్లు చూపాయి. మరమ్మ తులు లేక ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందడం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ మొదటి దశ కిందని జామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని 9,68,640 ఎకరాలకు సాగునీరు అందాలి. రామగుండం ఎన్‌టీపీసీ అవసరాలకు 7.90 టీఎంసీలు, మంచి నీటి అవసరాల కోసం 5.50 టీఎంసీలు అందించాల్సి ఉంటుంది. మంచినీటి అవసరా లకు ఉపయోగపడుతున్నా పంటలకు మాత్రం పూర్తిస్థాయిలో అందడం లేదు.

శిథిలమైపోయిన కాలువలు

అక్కడక్కడా ప్రధాన కాలువలు, ఉప కాలువల మరమ్మతు లేకపోవడంతో ప్రాజెక్ట్‌లో నీరు ఉన్నా చివరి భూములకు అందడం లేదు. జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి, మేడిపల్లి, పెగడపల్లి, మల్యాల, జగిత్యాలలో చాలా చోట్ల కాలువలు పగుళ్లు చూపాయి. మల్యాల మండలం మానాల వద్ద గండి పడగా, తాత్కాలికంగా అధికారులు పూతలు పూసి వదిలేయడంతో ఏడాది క్రితం పెద్ద ప్రమాదం జరిగింది. మూడు గ్రామాల్లో పంట నష్టంతో పాటు ఆస్తి నష్టం జరిగింది. చొప్పదండి, పెద్దపల్లి, మంథని ప్రాంతాల్లో కూడా కాలువలు పగుళ్లు చూపి, ఆనవాళ్లు కోల్పోయాయి. కాకతీయ కాలువ ద్వారా 9300 క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు నిర్ణయిం చినా ఇప్పటికీ లక్ష్యం చేరలేదు. మెట్‌పల్లి, మేడిపల్లి, మల్యాల, కొత్తపెల్లి సమీపంలో ప్రధాన కాలువలకు గండ్లు పడ్డాయి. ఇప్పుడు 7 వేల నుంచి 8 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే సరఫరా అవుతోంది. ప్రాజెక్టు నుంచి 9300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తే జగిత్యాల వచ్చేవరకు 8500 క్యూసెక్కులకు చేరుకుంటుంది. ఎల్‌ఎండీకి వచ్చేసరికి 7 వేల క్యూసెక్కులకు చేరుకుంటుంది. కాలువలు బలహీనంగా ఉండటం వల్ల పూర్తిస్థాయిలో నీరు విడుదల చేస్తే గండ్లు పడే ప్రమాదం ఉంది.

మరమ్మతుల కోసం రూ.890 కోట్లు మంజూరు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో కాకతీయ కాలువ కింద 5,36,328 ఎకరాల ఆయకట్టు ఉంది. డిస్ట్రిబ్యూటరీ-5 నుంచి డిస్ట్రిబ్యూటరీ-83 ఎ వరకు జగిత్యాల జిల్లాలో, డిస్ట్రిబ్యూటరీ-94 వరకు కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో సాగునీరు అందుతోంది. చాలా చోట్ల డిస్ట్రిబ్యూటరీ కాలువలు పగుళ్లు చూపాయి. చాలా ఏళ్ల నుంచి ఇవి మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఇటీవల ప్రభుత్వం కాలువల మరమ్మతు కోసం 0 నుంచి 284 కి.మీ. వరకు ఉన్న కాకతీయ ప్రధాన కాలువతో పాటు డిస్ట్రబ్యూటరీల మరమ్మతుకు రూ.890 కోట్లు విడుదల చేసింది.

సిబ్బంది లేక కొరవడుతున్న పర్యవేక్షణ

సిబ్బంది లేక పోవడంతో కాలువపై పర్యవేక్షణ లేకుండా పోయింది. 1963లో ప్రాజెక్ట్‌ల నిర్మాణం చేపట్టినప్పటికీ 1985 నుంచి ఉద్యోగ నియామకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. గత కొద్ది రోజుల నుంచి ప్రభుత్వం నియామకాలను నిలిపివేసింది. ప్రతియేటా ఉద్యోగులు పదవీ విరమణ పొందుతుండగా, ఉన్న అధికారులు, సిబ్బందిపై పనిభారం పెరిగింది. ఏఈ, డీఈల రిక్రూట్‌మెంట్ కొంత మేరకు జరుగుతున్నా గ్రామ స్థాయిలో పర్యవేక్షించే లష్కర్‌లు, వర్క్ ఇన్‌స్పెక్టర్ల భర్తీ పూర్తిగా నిలిచిపోయింది. ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో లష్కర్‌ల నియామకం జరుగగా, ఆ తర్వాత లేకపోవడంతో ఇప్పుడు ఉన్నతాధికారులే కాలువల వెంట వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.



మేడిపల్లి సమీపంలో కాలువకు పడిన గండి

25.29 టీఎంసీలకు చేరిన నీటిమట్టం

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లోకి నీరు వస్తోంది. బుధవారం ఉదయం 6 గంటలకు 27,405 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండటంతో నీటిమట్టం 24.785 టీఎంసీ (1067.70 అడుగులు)లుగా నమోదైంది. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇన్‌ఫ్లో 7,882 క్యూ సెక్కులకు పడిపోయింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత మళ్లీ కాస్త వరద నీరు పెరుగుతూ రాగా, సాయంత్రం 6 గంటలకు 16,336 క్యూసెక్కులకు చేరింది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు)లు కాగా, బుధవారం సాయంత్రం వరకు 25.292 టీఎంసీ(1068 అడుగులు)లకు చేరుకుంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 39.953 టీఎంసీ(1075.10 అడుగులు)లుగా ఉంది.

ఉద్యోగుల కొరత ఇబ్బందిగా మారింది..: రాజేశ్వర్ రెడ్డి, ఈఈ, ఎస్సారెస్పీ



ఉద్యోగుల కొరత వల్ల కాలువల పర్యవేక్షణ ఇబ్బందిగా మారింది. ఆయకట్టు చివరి భూములకు నీరందాలంటే ఎప్పటికప్పుడు సిబ్బంది పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఔట్ సోర్సింగ్‌లో నైనా వర్క్ ఇన్‌స్పెక్టర్లు, లష్కర్‌లను నియమిస్తే పూర్తి స్థాయిలో రైతులకు నీరందే అవకాశం ఉంటుంది.

కాలువల మరమ్మతు పనులు చేపట్టాలి..: అయిలవేణి గంగాధర్, తాటిపెల్లి,జగిత్యాల మండలం



కాకతీయ కాలువ ద్వారా నీటి విడుదల చేస్తున్నప్పటికీ కాలువలు చెడిపోయి పూర్తిస్థాయిలో నీరు అందడం లేదు. ప్రభుత్వం పునరుజ్జీవం పేరిట ఎత్తిపోతల పథకాలు చేపడుతున్నప్పటికీ కాలువల మరమ్మతుపై దృష్టి పెట్టాలి. పూర్తిస్థాయి నాణ్యతతో ఉప కాలువలను మరమ్మతు చేస్తే రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుంది.

సూక్తి

సేవను మించిన ఆనందం లేదు
సంతోషాన్ని మించిన సంపద లేదు

టంగ్ ట్విస్టర్స్

1. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
2. Chester Cheetah chews a chunk of cheep cheddar cheese.
3. Real rock wall, real rock wall, real rock wall
4. A gazillion gigantic grapes gushed gradually giving gophers gooey guts.

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : ఏ రోజు పని ఆ రోజే చేయడం ఉత్తముల లక్షణం. అర్థమైందా?

బంటు : అర్థమైంది టీచర్. రేపటి హోంవర్క్ రేపే చేయాలి. ఈ రోజు కాదు!

టీచర్ : !!!!!!!!

ఓటమే లేకుండా..

ఏ ఆటలోనైనా గెలుపు-ఓటములు తప్పవు. కానీ కెరీర్ మొదలుపెట్టిన నాటి నుంచి ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా విజయాలు సాధించడం మామూలు విషయం కాదు. పుణేకు చెందిన జూనియర్ గోల్ఫర్ ఆర్యమన్ సింగ్ అదే చేసి చూపించాడు . నాలుగేళ్లుగా విజయాలే సాధిస్తూ దూసుకుపోతున్నాడు. 'ఇండియన్ గోల్ఫ్ యూనియన్- వెస్ట్ జోన్' అందించే 'ఆర్డర్ ఆఫ్ మెరిట్'ను వరుసగా మూడు సార్లు సాధించాడు. జోనల్ లెవల్‌లోనూ, జాతీయ స్థాయిలోనూ ఈ జూనియర్ గోల్ఫర్‌కు తిరుగులేదు. జూనియర్ గోల్ఫ్ చరిత్రలో 1,266 రోజులుగా ఓటమి ఎరుగని అజేయుడిగా నిలిచి సరికొత్త రికార్డు సాధించాడు.



ఆర్యమన్ సింగ్ వయసు పదేళ్లు. ప్రొఫెషనల్ ప్లేయర్‌గా గోల్ఫ్ ఆడటం మొదలెట్టి నాలుగేళ్లు అవుతోంది. జోనల్ లెవల్‌లో ఇంతవరకు ఆర్యమన్‌కు తిరుగులేదు. ఈ ఛోటా గోల్ఫర్ తన కెరీర్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడాచేజార్చుకోలేదు. 1,266 రోజులుగా తన విజయ యాత్ర కొనసాగిస్తూ జూనియర్ లెవల్ గోల్ఫ్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు.

'నా నాలుగో ఏట నుంచి గోల్ఫ్ ఆడటం మొదలుపెట్టాను. రెండు సంవత్సరాల పాటు గోల్ఫ్ సాధన చేశాను. ఆట గురించే ఎప్పుడూ ఆలోచించేవాడిని. జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయుల్లో జరిగే ప్రతి గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేవాడిని. అహ్మదాబాద్‌లోని 'కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్సు'లో జరిగిన మ్యాచ్‌లో తొలిసారిగా విజయం సాధించాను. ఆనాటి నుంచి ప్రతి మ్యాచ్‌లోనూ విజయం సాధిస్తూ వస్తున్నాను. మూడేళ్లుగా 'జస్టిన్ పార్కన్స్' నాకు కోచింగ్ ఇస్తున్నాడు. గోల్ఫ్ క్రీడలో పేరుగాంచిన మార్క్ రోయ్, డేవిడ్ స్టాక్టన్, విజయ్ దివెచ వంటి దిగ్గజాల దగ్గర ఎన్నో మెలకువలు నేర్చుకున్నాను. నేనింకా గోల్ఫ్ నేర్చుకునే దశలోనే ఉన్నాను. భవిష్యత్తులో ఈ క్రీడలో మరింత రాణించాలని అనుకుంటున్నాను. నాకు గోల్ఫ్‌తో పాటు క్రికెట్, బ్యాడ్మింటన్, ఫుట్‌బాల్, టెన్నిస్ క్రీడలంటే కూడా ఎంతో ఇష్టం. సమయం చిక్కితే అవి కూడా ఆడుతుంటాను. టీవీ చూస్తాను. స్కూల్‌వర్క్ కంప్లీట్ చేసుకున్న తర్వాతే ఆటలు ఆడతాను'

- ఆర్యమన్



ఔనా!

ఉడుము ఊపిరి తీసుకోకుండా నీటిలో అరగంట పాటు ఉండగలదు.



చుక్కలు కలపండి



మీకు తెలుసా?




58 శాతం మంది మహిళలు ప్రతిరోజూ నెయిల్ పాలిష్ వేసుకుంటారని ఓ అధ్యయనంలో తేలింది.

రంగులు వేయండి



బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. KJOE ▸ ....
2. HAET ▸ ....
3. THBA ▸ ....
4. RSHU ▸ ....

చెప్పగలరా?

నాడిలో ఉన్నా కానీ కోడిలో లేను
జాలులో ఉన్నా కానీ జూన్‌లో లేను
గుడిలో ఉన్నా కానీ బడిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : నాలుగు
జంబ్లింగ్ వర్డ్స్ :
1. JOKE 2. HATE/HEAT 3. BATH 4. RUSH

వినాయక చవితి శుభాకాంక్షలతో... "పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన YOUTHFUL ENTERTAINER

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

తారకరామా - కాచిగూడ 10.45,2.15,5.45,9.15

సత్యం - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45

ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.30,12.45,4.00, 6.45, 10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM

PVR INORBIT MALL ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్

PVR RK COMPLEX ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్

PVR CENTRAL MALL సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట

PVR FORUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి

INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్

INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ

Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్

Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్

Cinépolis KUKATPALLY మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి

Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి

Cinépolis ATTAPUR మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్

TIVOLI SECUNDERABAD 10.00,1.25,4.10,7.20,10.45

Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్

ASIAN CINE 9.50,1.15,4.00,7.05,10.15,10.30

ASIAN LAXMIKALA CINEPRIDE ఎ/సి - 2.15,6.00,9.45

ASIAN MULTIPLEX KUKATPALLY 9.50,1.15,4.05,7.15,10.45

ASIAN 10.00,1.25,4.10,7.10,10.30

ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ - 10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15

KVK MULTIPLEX ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30

ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30

ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్

ఎస్2 సినిమాస్ - వరంగల్

వైజయంతి ఎ/సి - నాచారం 10.45,2.00,5.45,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15

గొప్ప ప్రారంభ చిత్రం Fully Renovated with 2K Projection

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM

సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15

BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15

విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

SVC **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30

శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00

INDIRA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శివరంజిని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00

రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

నటరాజ్ - ఆదిలాబాద్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్
రాజా ఎ/సి - కారీంనగర్
శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట

సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి

సీతరామా ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర
గంగినేని ఎ/సి - మెదక్
సితారా ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్

యాదగిరి ఎ/సి - గజ్వేల్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్
శ్రీరామా - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్

శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారధి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా
రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి

బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
దేవి 70 ఎ/సి - వరంగల్
స్వర్ణ కళామందిర్ - జనగాం
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్

ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామా - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి

KFC ENTERTAINMENT

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS 9.15,10.00,10.40,1.00,4.00,7.00,10.30
తమిళ్: 10.45,1.15,7.15, బిగ్ స్క్రీన్: 9.15PM
PVR మాదాపూర్ 10.20,11.35,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ 10.15,1.00,7.25,11.00
PVR పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.30
PVR 10.00,11.05,1.10,1.40,4.20,5.10,7.30,10.40, తమిళ్: 4.00PM
INOX బంజారాహిల్స్ 10.00,11.15,12.45,4.10,6.50,10.10
INOX 10.20,12.40,3.40,4.45,6.40,10.20
Cinemax AMEERPET అమీర్‌పేట్ 10.40,1.40,4.20,7.50,10.40
Cinemax SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40,10.40

Cinépolis 10.20,4.30,10.40, తమిళ్: 1.25,7.35
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,5.25
Cinépolis 10.00,1.05,4.10,7.15,10.20, తమిళ్: 2.00,8.00
TIVOLI సికింద్రాబాద్ 10.40,1.30,4.25,7.25
